
చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి వైభవంగా పవిత్రోత్సవాలు

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

బుధవారం 30 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 134 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## కూటమిదే....
# ప్రజా సంక్షేమ ప్రభుత్వం

- సంక్షేమం, అభివృద్ధి అమలుకు కట్టుబడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌కు శ్రీకారం
- తిరుపతి జిల్లా అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తా
- తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, అక్టోబర్ 29**

కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, సంక్షేమం మరియు అభివృద్ధి సమపాళ్లలో అమలుకు కట్టుబడిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, తిరుపతి జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు తిరుపతి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల అమలుపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు లతో కలిసి జిల్లా అధికారులతో తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశిం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితర ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ప్రగతిపై - మిగతా 2లో..



## గవర్నర్‌తో
# చంద్రబాబు భేటీ



**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం కలిశారు. తన సతీమణి భువనేశ్వరితో కలిసి విజయవాడలోని రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అస్వస్థతకు గురైన గవర్నర్ సతీమణి సమీరా నజీర్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు, భువనేశ్వరి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గవర్నర్, సిఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణతోపాటు రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా ఇప్పటి వరకు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టలేదు. పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పనపై ఆర్థిక శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్‌లో పొందు పరిచిన అంశాలను గవర్నర్‌కు సిఎం చంద్రబాబు వివరించినట్లు సమాచారం. నవంబర్ 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలనే అంశంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. సమావేశం తొలిరోజు హాజరై ప్రసంగించాలని - మిగతా 2లో..

## సెబీ చైర్మన్‌కు మోడీ రక్ష..
# ఎక్స్ వేదికగా ఖర్గే విమర్శలు

**న్యూఢిల్లీ-ఆంధ్రనాడు, అక్టోబర్ 29**

ప్రధాని మోడీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవానం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సెబీ చైర్మన్ మాధబి పురి బచ్‌ను రక్షించేందుకు ప్రధాని తీవ్రంగా యత్నిస్తున్నారని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నరేంద్ర మోడీజి మీరు నియమించిన చైర్‌పర్సన్ సెబీలో సృష్టించిన తెగులును మీరు రక్షించలేరు. వెల్లడవుతున్న వాస్తవాలు ఆమె స్థానాన్ని నిలబెట్టుకోనీయలేవు' అని ఎక్స్‌లో ఖర్గే పేర్కొన్నారు. సెబీ పవిత్రతను ప్రధాని - మిగతా 2లో..



# ఉత్తర గాజాలో ఇజ్రాయిల్ భయానక దాడులు

- 109 మంది మృతి
- సైన్యం చేతిలో బందీలుగా 200 మంది పాలస్తీనీయులు



**కైరో:** ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఇజ్రాయిల్ వైమానిక దాడిలో 109 మంది మరణిం చారు. మరో 115 మంది గాయపడ్డారు. ఈ దాడిలో అయిదంతస్తుల భవనం నేలమట్టమైనట్లు రెస్క్యూ సిబ్బంది తెలిపారు. మృతుల్లో పలువురు మహిళలు, చిన్నారులు ఉన్నారు. అక్టోబరులో ఉత్తర గాజాలో ఇజ్రాయిల్ సైనిక కార్యకలాపాలు తిరిగి ప్రారంభించిన తర్వాత ఇది అత్యంత ఘోరమైన దాడిగా పేర్కొం టున్నారు. కొన్ని రోజుల దాడుల తర్వాత ఉత్తర గాజా స్ట్రిప్‌లోని ఏకైక ఆస్పత్రి నుండి ఇజ్రాయిల్ దళాలు ఉప సంహరించుకున్నాయి. జబాలియాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రి డైరక్టర్ హుస్సామ్ అబు సఫియా మాట్లాడుతూ, సిబ్బంది కొరత, మందుల కొరత కార ణంగా రోగులకు వైద్యం చేయడం కష్టమని, దాడిలో గాయపడిన చిన్నారులు చికిత్సపొందుతు న్నారని తెలిపారు. బీట్ లాయిహయా సెటిల్మెం ట్‌పై జరిగిన దాడిలో మహిళలు, చిన్నారులు సహా 73 మంది చనిపోయారు. వీరంతా గూడు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అమాయక పాలస్తీనా పౌరులే.

## డిప్యూటీ సీఎంతో
# హోంశాఖ మంత్రి భేటీ

**అమరావతి-సూర్య వాస్తవం**

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తో హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం భేటీ అయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలతో పాటు, దీపావళి ముందస్తు భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. వాయు కాలుష్యం దేశ వ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో దీపావళికి గ్రీన్ కాకర్స్ వినియోగించేలా ప్రజలకు అవగాహన కలిగించాలని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, విమా నాశ్రయాల్లో బాంబు బెదిరింపుల నేప థ్యంలో పోలీస్ వ్యవస్థ అప్ర మత్తంగా ఉండాలని ఆయన సూచిం చారు. అనిత మాట్లా



డుతూ 185 అగ్నిమాపక స్టేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా అన్నివిధాల సిద్ధంగా ఉండాలని సిబ్బందికి ఆదేశా లిచ్చినట్లు తెలిపారు. 100 లేదా 101 నెంబర్లకు ఫోన్‌లు చేసి టపాకాయల అక్రమ తయారీపై పోలీస్, ఫైర్ వ్యవ స్థలకు ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. వైసిపి హయాంలో జరిగిన అరాచక పరిస్థితులు , ఇటీవల బయటకి వస్తున్న దుర్మార్గాలపై చట్ట ప్రకారం వేగంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా చూసే అంశంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాల పట్ల గతంలో లేని విధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాయకరావు పేట నియోజకవర్గ అభివృద్ధిపనులపై పవన్ కల్యాణ్ చొరవ చూపాలని ఆమె కోరారు. అపకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో లింగాపురం నుంచి కొడవటిపూడి కట్ట వరకు సుమారు కిలోమీటరు మేర నిర్మించనున్న ఆర్అండ్‌బి రోడ్డుకు అటవీ శాఖ అనుమతులు ఇప్పించాలని కోరారు.

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం

## సమస్యలపై
# పోరాటం చేద్దాం

- గెలవాలంటే కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి - ముఖ్య నాయకులతో వైఎస్ జగన్



**పులివెందుల-సూర్య వాస్తవం**

సమస్యలపై పోరాటం చేద్దామని, మళ్లీ మనం గెలవాలంటే కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. వైఎస్ఆర్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు ఆయన చేరుకున్నారు. తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళు లర్పించారు. అనంతరం - మిగతా 2లో..

# గవర్నర్‌తో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

**చంద్రబాబుతో అదానీ గ్రూప్ భేటీ**

గవర్నర్‌ను చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలను సైతం సిఎం వివరించినట్లు తెలిసింది. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఇందుకు సంబంధించిన కేసులు, చట్టపరంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అదానీ గ్రూప్ ప్రతినిధులు కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశంపై ఆ కంపెనీ ఎమ్‌డి రాజేష్ అదానీ, పోర్ట్స్, సెజ్‌లు, సిమెంట్స్ విభాగం ఎమ్‌డి కరణ్ అదానీతో పాటు పలువురు కలిశారు. ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారో, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరమో సిఎంతో వారు చెప్పారు. పోర్టులు, విద్యుత్, గనులు, రింగ్‌రోడ్డు, ఐటి, పర్యాటకం వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపరిచారు. 1600 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు, 4వేల మెగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులో పెట్టుబడులు పెడతామని ప్రతిపాదించారు. కృష్ణపట్నం, గంగవరం పోర్టుల విస్తరణ కోసం 2189.36 ఎకరాలు అవసరమని కోరారు. 1,033 ఎకరాల అటవీ భూమికి అటవీ పర్యావరణ అనుమతులు తొలిదశలో తీసుకోవాల్సి ఉంది. బీచ్‌శాండ్ ఆధారిత ఉత్పత్తుల ప్రాజెక్టులపై చర్చించారు. రాజధాని అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు నిర్మాణంపై చర్చ జరిగింది. బీచ్‌శాండ్ ఖనిజ పరిశ్రమను ప్రాధాన్య రంగంగా గుర్తించి పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని కోరారు. 100శాతం జిఎస్టి, వ్యాట్ రీయంబర్స్‌మెంట్, పదేళ్లపాటు విద్యుత్ సుంకం మినహాయింపు, భూమి కొనుగోలు ఎంపిక అవకాశం వంటి రాయితీలు కల్పించాలని కోరారు.

# సెబీ చైర్మన్‌కు మోడీ రక్ష.. ఎక్స్ వేదికగా ఖర్గే విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతీశారని తప్పుబట్టారు. సంవత్సరాల శ్రమతో భారతదేశ మార్కెట్ రెగ్యులేటరీ నిర్మితమైందని, దాని పవిత్రతను దెబ్బతీయడంతో కోట్లాది చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారుల కష్టార్జితమైన పొదుపు ప్రమాదంలో పడిందని ఆయన అన్నారు. ఈ అంశంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు పిలుపునిస్తూ.. 'మీ ప్రియమైన స్నేహితుడు అదానీకి మీరు గుత్తాధిపత్యాన్ని ఎలా కట్టబెట్టారో కూడా వెల్లడిస్తుంది. ఈ సిండికేట్‌లో ప్రతి అంశాన్ని విచారించడానికి సమగ్రమైన జెపిసి అవసరం" అని ఖర్గే తెలిపారు.

# సమస్యలపై పోరాటం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఇడుపులపాయలోని తన గెస్ట్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి మధ్య కొనసాగుతున్న వివాదంపై చర్చించి పార్టీ నేతలంతా కలిసికట్టుగా ముందుకెళ్లాలని ఆదేశించారు. పులివెందులలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. అనంతరం సివిల్ సప్లయి మాజీ డైరెక్టర్ షబ్బీర్ వలి కుటుంబ సభ్యులను పలకరించారు. పులివెందుల సమీపంలోని మెడికల్ కళాశాల వద్ద జగన్ సెల్ఫీ తీసుకున్నారు. మెడికల్ కాలేజీకి వచ్చిన సీట్లను టిడిపి కూటమి ప్రభుత్వం వెనక్కి పంపిందని, కాలేజీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. జగన్ పర్యటనలో కడప ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమెల్సీలు రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, సుధీకర్‌రెడ్డి, మేయర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి సమష్టిగా పనిచేద్దాం



తిరుపతి-సూర్య వాస్తవం

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగర అభివృద్ధికి, పరిశుభ్రతకు అందరూ కలసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగర అభివృద్ధికి చేయాల్సిన పనులపై నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ఇంజినీరింగ్ విభాగంలో ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల గూర్చి, నగరంలో పన్నుల వసూళ్ళు, టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో నగర సుందరీకరణకు చేస్తున్న పనుల వివరాలను ఆయా విభాగాల అధికారులతో పాటు కమిషనర్ ఎన్.మౌర్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో కార్పొరేటర్లను భాగస్వామ్యం చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నగరంలోని 38 మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. నగరంలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, మరమ్మతులు వెంటనే చేయాలని అన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణ సక్రమంగా చేయాలని ఆయన కోరారు. నగర శివారు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ పైప్, డ్రెయినేజీ పైప్ లైన్లు కలసి నీటి కలుషితం లేకుండా చూడాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల ఏర్పాటులో జరిగిన పొరపాట్లను గుర్తించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు జరిగేలా అన్ని అభివృద్ధి పనులు చేయాలని అన్నారు.

# కూటమిదే ప్రజా సంక్షేమ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, శాంతి భద్రతలపై జిల్లా ఎస్పీ వివరించగా పలువురు ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి మార్గదర్శనంలో తిరుపతి జిల్లా లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి కొలువైన జిల్లాలో ఇంఛార్జి మంత్రిగా తాను రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా అభివృద్ధి చెందాలని పనిచేస్తున్న విజన్ ఉన్న ముఖ్యమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అని కొనియాడారు. ముఖ్యమంత్రి మొదటగా తాను ఐదు ఫైళ్ళపై మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ ఫైళ్లపై సంతకం పెట్టారని అన్నారు. మెగా డిఎస్సీ సుమారు 16,347 ఉద్యోగాల ఫైలుపై సంతకం చేశారని అన్నారు. పెన్షన్ల పెంపు ద్వారా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని, తొలి రోజుననే సుమారు 95 శాతంపైగా పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందని, మన తిరుపతి జిల్లాలో చక్కగా అధికారులు సమన్వయంతో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని అన్నారు. ప్రతి పేద వాడికి కడుపు నిండా మూడు పూటలా భోజనం పెట్టాలనే సదుద్దేశంతో నామ మాత్రపు ధర రూ.5 కే పట్టణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లలో అందిస్తూ వాటిని ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. 130 రోజుల్లో రోజుకు ఒక మంచి పని చేసేలా మంచి పథకాలు అందిస్తూ రోజుకు ఇరవై గంటలు మన ముఖ్యమంత్రి కష్టపడి పని చేస్తున్నరని కొనియాడారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వంలో మన రాష్ట్రం 15 సంవత్సరాలు వెనక్కు వెళ్ళిపోయిందని మన రాష్ట్రానికి పునః వైభవం తెచ్చేలా మన ముఖ్యమంత్రి అనుక్షణం పని చేస్తున్నారని తెలిపారు. ప్రపంచం మొత్తం, మన దేశం, పరిశ్రమలు ఇప్పుడు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని ఎందుకంటే విజన్ ఉన్న నాయకుడు మన సిఎం చంద్రబాబు నాయుడు అని ప్రగాఢ విశ్వాసం వారికి ఉందని అన్నారు. రాబోయే 23 సంవత్సరాలకు ప్రణాళికా వేసుకుని మన రాష్ట్రం అగ్ర స్థానంలో ఉండేలా చేయాలనే లక్ష్యంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 తో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలకు ఇసుక భారం కాకూడదని ఉచిత ఇసుక పాలసీ ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం ఆశించకుండా ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుక అందించే దిశలో ముఖ్యమంత్రి అనేక మార్గదర్శకాలు చేశారు. సీనేరేజి కూడా తీసేసారని, ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చర్యలు ఉంటాయని తెలిపారు. పక్కాగా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉండాలని సూచించారు. ఉంచిత ఇసుక పాలసీ పై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. పేదలకు అందుబాటులో ఇసుక ఉండాలనే లక్ష్యం అని, వారికి స్థానికంగా అందుబాటులో ఉండే ఇసుకను ఎడ్ల బండి, ట్రాక్టర్లతో వారి స్వంత అవసరాలకు తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. యాప్ పారదర్శకంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గత నాలుగు నెలల్లో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలుపుతూ సిఎం శ్రీసిటీ నందు పలు పరిశ్రమల ప్రారంభం, భూమి పూజ చేశారని గుర్తు చేశారు. అలాగే మన తిరుపతి జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే





యాత్రికులు, ఇతర అవసరం నిమిత్తం వచ్చే వారు కలిపి సుమారు లక్ష మంది ప్రతి రోజు తిరుపతి జిల్లా సందర్శిస్తున్నారని, ఈ ప్రాంతాన్ని ఆతిథ్య రంగం, పర్యాటకంగా అభివృద్ధికి ఎంతో అవకాశాలు ఉన్నాయని అన్నారు. రిసార్ట్స్ ఏర్పాటు ద్వారా కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పులికాట్ సరస్సు ముఖ ద్వారం దగ్గర పూడిక తీసే కార్యక్రమం కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాలలో ఫ్రీ హోల్డ్ పేరుతో పేదవారి భూములను అన్యాక్రాంతం చేసుకున్నారని మన తిరుపతి జిల్లాలో కూడా ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయని, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల రిజిస్ట్రేషన్ అయిన వాటి వెరిఫికేషన్ సర్వే ప్రక్రియ జరుగుతోందని రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా పూర్తి కాలేదని అందుకొరకు మరొక 15 రోజులు పొడిగించి నవంబర్ 15 నాటికి సదరు అంశంపై నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి కి నివేదించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. సదరు ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్లు అధికంగా జరిగిన జిల్లాలలో తిరుపతి జిల్లా ఉన్నదని, వెరిఫికేషన్ ప్రక్రియ కొరకు7 గురు డిప్యూటీ కలెక్టర్లు ఈ పనిలో ఉన్నారని అన్నారు. అక్రమాలు జరిగిన వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పలు విలువైన సూచనలు ఈ సమావేశంలో ఇచ్చారని క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తామని జిల్లాను ప్రగతిలో నడిపించుటకు అన్ని విధాల చర్యలు చేపడతామని తెలిపారు. గంజా అరికట్టడానికి పోలీస్ జిల్లాలో చర్యలు చైతన్య పరచడం, ఎన్ఫోర్స్ చేయడం, కేసులు పెట్టడం జరుగుతోందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గాంజా, డ్రగ్స్ రహిత రాష్ట్రం దిశగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పేద వాడిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. విద్యుత్ అంశంలో కూడా స్పష్టంగా తెలియజేయడం అంటే 6400 కోట్ల భారం ప్రజలపై పెంచుతున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని,

విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి లేదని, గతంలో 2015-19 లో మిగులు విద్యుత్ ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. గతంలో నష్టాలు ద్వారా నే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడినది అని తెలిపారు. ప్రతి పేద వాడికి ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసి 4500 కోట్ల రూపాయల ప్రణాళికలతో పలు కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రాబోవు జనవరి 2025 నాటికి ఆర్ అండ్ బి రోడ్లను గుంతలు లేని రోడ్లుగా చేసే దిశలో భాగంగా కేబినెట్ నిర్ణయం తీసుకుని పనుల మంజూరుతో పాటు పనులు ప్రారంభించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే పల్లె పండుగ కింద గ్రామీణ రహదారులు బాగు చేస్తున్నామని అన్నారు. ఇన్చార్జి మంత్రిగా అన్ని శాఖలకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వాటిని సవరించి అన్ని విధాలుగా తిరుపతి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, మంచి సమాజం ఏర్పాటుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. అనంతరం తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యప్రసాద్ ని జిల్లా యంత్రాంగం సన్మానించడం జరిగింది.



# నిరుపేదల ఇంట దీపపు వెలుగులు

**- మాజీ మంత్రి పీతల సుజాత**

అమరావతి-సూర్య వాస్తవం

సంక్షేమం అంటేనే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం అంటేనే సంక్షేమం అని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్ ని పేదరికం లేని రాష్ట్రంగా నిలిపేందుకు శ్రమిస్తున్నారు. చంద్రబాబు గారి మానస పుత్రిక దీపం పథకం. దీపం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ దీపావళి నుంచి మహిళల కళ్ళల్లో ఆనందం నింపడానికి పేదల ఇంట ఆనందపు దీపావళి వెలుగు నింపాలని దీపావళి కానుకగా ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారు. ఇందుకు రాష్ట్ర మహిళలందరి తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని అన్నారు. కట్టెల పొయ్యితో మహిళలు పడే కష్టాలు, అనారోగ్యాలను చూసి చలించిన చంద్రబాబు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దీపం పథకం ప్రవేశపెట్టారు. దీని ద్వారా 65 లక్షల మంది మహిళలకు గ్యాస్ స్టవ్, సిలిండర్ అందించారు. ఆ తరవాత వచ్చిన ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిన సంగతి రాష్ట్ర మహిళలందరికీ తెలుసు. మరలా మహిళల కళ్ళల్లో వెలుగులు నింపేందుకు సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఈ దీపం పథకాన్ని పునఃప్రారంభిస్తున్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ నెల 29 ఉదయం 10 గంటలు నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ప్రారంభం కానుంది. అక్టోబర్ 31వ తేదీ దీపావళి సందర్భంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేయనున్నారు. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబం ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ను పూర్తి ఉచితంగా పొందవచ్చు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లో డి.బి.టి. ద్వారా మొత్తం సొమ్ము రాయితీ లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా జమ అవుతుంది. రాష్ట్రంలోని 1కోటి 47 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరనుంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.894.92 గా ఉండగా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లతో ఒక్కో కుటుంబానికి రూ.2684 లబ్ది జరుగుతుంది. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి ని తెలియచేస్తుంది అని కొనియాడారు.

# జింక నగర్‌లో నిరుపయోగంలో వాటర్ ట్యాంక్



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని జింకల నగర్ లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ ను పట్టించుకోని అధికారులు తీవ్రంగా అవస్థలు పడుతున్న ప్రజలు, ట్యాంక్ వద్ద నిరసన తెలియజేస్తున్న గ్రామ ప్రజలు ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ 2003లో డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం జరిగినప్పటికీ పది రోజులు మాత్రమే తాగునీరు ప్రజలకు అందాయని తర్వాత ప్రజలకు నీళ్లు అందలేదని వారన్నారు. ఈ యొక్క వాటర్ ట్యాంక్ మఠం మండల కేంద్రంలో అతిపెద్ద వాటర్ ట్యాంక్ అని ఆ రోజు గొప్ప గా చెప్పుకున్న అధికారులు, ఈ యొక్క వాటర్ ట్యాంక్ నుండి నీళ్లు జింకల నగర్, సుందరయ్య కాలనీ, భగత్ సింగ్ నగర్, రవీంద్రా నగర్, అంబేద్కర్ నగర్, కక్కయ్య నగర్ కు ఈ యొక్క వాటర్ వెళ్లేందుకు ఆరోజు ఈ ఒక్క ట్యాంక్ ని నిర్మించడం జరిగింది. అయితే ప్రజలకు ఉపయోగపడుతుందనుకుంటే ఈరోజు మధ్యలోనే వాటర్ రాకుండా మధ్యలోనే ఆగిపోవడం జరిగింది. ఈ సమస్య పట్ల గ్రామ ప్రజలు, పెద్దలు అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, అలాగే అనేకమార్లు పత్రికలో ముద్రించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోవడం దారుణమని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సమస్యలు యధావిధిగా అలాగే ఉండడం దారుణమని వారు అన్నారు. ఇప్పటికైనా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సొంత మండలం అయిన బ్రహ్మంగారిమఠం మండలం లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గారు కృషి చేయాలని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జింకల నగర్ గ్రామ ప్రజలు, గోపాల్ చైతన్య నరసింహులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

## - మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్



**మైదుకూరు - సూర్య వాస్తవం:** పోలీసు అమరుల వారోత్సవాల్లో భాగంగా మైదుకూరులో మెగా రక్తదాన శిబిరం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు గారి ఆదేశాల మేరకు మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని పోలీసులు నిర్వహించారు. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని అనేకమంది పోలీసులు ,ప్రజలు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ రక్తాన్ని దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం లాంటి దాని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తాన్ని ఇవ్వడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. సకాలంలో రక్తమందకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజం కోసం దేశం కోసం రేపటి భావితరాల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామన్నారు. మెరుగైన సమాజం కోసం పాటు పడినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీసులు, ప్రజలకు, డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్‌లోని ఉపకార వేతనాలను విడుదల చేయాలి



రాయదుర్గం టౌన్ - సూర్య వాస్తవం: రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పునః ప్రారంభించాలని పెండింగ్ లో ఉన్న వసతి దీవెన- విద్య దీవెన విడుదల చేయాలని రాయదుర్గం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శులు ఓతురు పరమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీ రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్ర సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వాటి గురించి మాట్లాడడం లేదు. ఇప్పటికే 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్ని ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తున్నారు. కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదేవిధంగా నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున: ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రేపు జరగబోయేటువంటి క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని అంశంపై చర్చించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా రాయదుర్గం మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి వచ్చినటువంటి విద్యార్థులు మాకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తున్న సందర్భంలో స్థానిక ఎమ్మార్వో గారు ధర్నా కార్యక్రమం దగ్గరికి వచ్చి మధ్యాహ్నం భోజనం విద్యారంగం మాకు సంబంధించింది కాదు మీరు ఇక్కడ ధర్నా కార్యక్రమం చేయకూడదు అయినప్పటికీ ఇంతమంది విద్యార్థులు ఇక్కడికి ఎందుకు వచ్చారు అని విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదు అని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎమ్మార్వో మాటల్ని ఖండించడం జరిగింది అదేవిధంగా విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి ఎమ్మార్వో పనితీరు సరైనది కాదని ఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు ఇప్పటికైనా స్పందించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వలి, గౌతమ్, అరవింద్, జీవన్, గణేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ పేషెంట్‌కి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



అనంతపురం అనంతపురం నగరంలోని ఒకటవ డివిజన్ కు చెందిన డయాలసిస్ పేషెంట్ రాజేశ్వరికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్థిక సాయం అందించారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. పింఛన్ వస్తోందా అని ఎమ్మెల్యే ఆరా తీశారు. అలాగే కుటుంబం పరిస్థితి ఏంటి అనేది కూడా తెలుసుకున్నారు. ప్రస్తుతం పింఛన్ వస్తోందని.. కుటుంబ పరిస్థితి బాగాలేదని ఆమె ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి ఆమెకు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సమస్య చెప్పిన వెంటనే ఎమ్మెల్యే స్పందించారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్



**రాయచోటి - సూర్య వాస్తవం:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రా లు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువగా మంచినీటి సమస్య భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కరించడానికి ఇప్పటికే పలు గ్రామాలలో బోర్లు వేసి మోటార్లు బిగించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు.

# ఎస్‌జీఎఫ్ నేషనల్‌లకు చరణ్ ఎంపిక



**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట గ్రామంలో ఉన్న శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల లో ఎస్. చరణ్ రెండవ సంవత్సరం సీఈసీ చదువుతున్న విద్యార్థి గత వారంలో ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి కర్నూల్ లో జరిగిన పోటీలలో పోల్ వాల్ట్ ఈవెంట్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ ప్రథమ స్థానం సంపాదించారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చిన్నదుర్గన్న తెలిపారు. తదుపరి జరిగే ఎస్జీఎఫ్ అండర్ 19 నేషనల్ గేమ్స్ జార?ండ్ కు ఎంపిక జరగడం జరిగినది. ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న ఓ.సంజీవ అనే విద్యార్థి హేమచల విభాగంలో పోటీల్లో పాల్గొని మంచి చక్కని ప్రతిభతో చాటుకున్నారు. ఈ విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎం రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ చిన్న దుర్గన్న, వ్యాయామ అధ్యాపకులు కే కన్నయ్య, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# సంజమ్మను పరామర్శించిన రెడ్యం దంపతులు



**మైదుకూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు పట్టణంలోని ఎస్ వి ఆర్ హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న దువ్వూరు మండలం, గుడిపాడుకు చెందిన మా సమీప బంధువు ఇండ్ల సంజమ్మను మంగళవారం సాయంత్రం వైసీపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి లక్ష్మీ ప్రసన్నలు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వైద్యుడు ఎస్వీఆర్ హాస్పిటల్ యం డి డాఎంజి వి జి మహేశ్ తో సరైన వైద్య సేవలు అందించాలని కోరారు. సంజమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## - తహసీల్దార్ మురాషావలి



**సిద్దవటం - సూర్యవాస్తవం:** భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. సిద్దవటం మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సులు, గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురాషావలి మాట్లాడుతూ రైతులు భూముల రీసర్వే పై పరిష్కారం కొరకు ఈ గ్రామ సభలు జరుతున్నాయన్నారు. రీ సర్వే అనంతరం జంగాలపల్లి గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న భూ వర్గీకరణ సమస్యలు, జాయింట్ పట్టాల సబ్ డివిజన్ లపైన సమస్యలపై రైతులు తహసీల్దార్ కు అర్జీలను సమర్పించారు. ఆయా అర్జీల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోల కేశవులు, సచివాలయ సర్వేయర్లు పురుషోత్తంరెడ్డి, పవన్, నరేష్, ఖాజా మొహిద్దీన్, మాజీ సర్పంచ్ చంద్ర శేఖర్ రెడ్డి, రాజా నాయుడు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నియమాలు, షరతులను అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు**

**చిత్తూరు- సూర్య వాస్తవం :** అక్రమంగా టపాసులు విక్రయిం చినా, నిల్వ చేసినా డయల్ 112 లేదా కమాండ్ కంట్రోల్ సెంటర్ 9440900005 కు సమాచారం అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్ విజ్ఞప్తి. దీపావళి పండుగ సందర్భంగా గతంలో జిల్లాలో చోటుచేసుకున్న అనేక ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, ఈ ఏడాది టపాసుల విక్రేతలు అనుసరించాల్సిన ప్రత్యేక మార్గదర్శకాలను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్ వివరించారు. దీపావళి పండుగ పూర్వీకుల శుభా శయాలను ప్రతిబింబిస్తూ జరుపుకోవాలని, భద్రతకు ప్రాధాన్యత నిస్తూ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**ప్రజలకు సూచనలు:**

- దీపావళి పండుగను అత్యంత ఆనందంతో జరుపుకోవడం అందరికీ ఇష్టం, అయితే ఈ పండుగ ఆనందాలను అపశ్రుతి కలగకుండా, జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.
- దీపావళి టపాసులు కాల్చేటప్పుడు ముఖ్యంగా పిల్లలు మరియు పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలి.
- టపాసులు కాల్చే ప్రదేశం స్వేచ్ఛగా మరియు బహిరంగంగా ఉండాలని, తగిన దూరం పాటించడంతో పాటు, పిల్లలను నిర్లక్ష్యం చేయకుండా పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని విజ్ఞప్తి చేశారు.



**టపాసుల విక్రేతలకు మార్గదర్శకాలు:**

- టపాసుల వ్యాపారం చేసే దుకాణదారులు ప్రభుత్వ నియమాలకు కట్టుబడి ఉండాలని, నిషేధిత రసాయనాలతో తయారైన టపాసులను విక్రయించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.
- గ్రీన్ క్రాకర్స్ పేరుతో నిషేధిత టపాసులను అమ్మినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
-అనుమతులు పొందిన దుకాణదారులు మాత్రమే టపాసుల విక్రయానికి పాల్పడాలని సూచించారు. ఈ దుకాణాలు బహిరంగ ప్రదేశాల్లో సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలి, అలాగే దుకాణాల వద్ద నీరు, ఇసుక వంటి అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి.
-ప్రజలకు తగు సూచనలు అందుబాటులో ఉంచేందుకు దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

దీపావళి వేళ జిల్లాలోని అనుమతులు పొందని గోడౌన్లు, నిల్వ కేంద్రాలు, మరియు టపాసుల తయారీ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా ఏ అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలు, దుకాణదారులు ఎవరైనా తమ పరిసర ప్రాంతాల్లో అక్రమ టపాసుల తయారీ, నిల్వ లేదా విక్రయాలు జరుగుతున్నాయని అనుమానం ఉన్నా లేదా ఏవైనా ప్రమాదకర చర్యలు చోటుచేసుకుంటాయన్న సమయంలో వెంటనే ప్రమాదాల నివారణకు డయల్ 112 లేదా చిత్తూరు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ 9440900005కి సమాచారం ఇవ్వాలి. సమాచారాన్ని గోప్యంగా ఉంచుతూ, ప్రజల సహాయ సహకారంతోనే ఈ పండుగ సురక్షితంగా జరుపుకునేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీపావళి పండుగకు ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా అప్రమత్తంగా ఉండాలని, టపాసుల దుకాణదారులు నియమాలకు లోబడిన మార్గదర్శకాలను పాటించాలనీ, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా మరియు సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఎస్పీ సూచించారు.

# ఖోఖో పోటీల విజేతలకు రూ.లక్ష నజరానా

**చిత్తూరు- సూర్యా వాస్తవం :** రాష్ట్రస్థాయి 43 సబ్ జూనియర్స్ ఖోఖో పోటీల్లో విజేతలకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం కాణిపాకం అగరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి 43వ సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలు ముగింపు వేడుకలకు చిత్తూరు ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఖో ఖో పోటీల్లో విజేతలకు తనవంతుగా ఆర్థిక పరంగా చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు బాలుర విభాగంలో ప్రథమ స్థానం నిలిచిన ప్రకాశం జిల్లా జట్టుకు రూ15000, ద్వితీయ స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా జట్టుకు రూ7500, బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా జట్టుకు రూ 15000, రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా జట్టుకు రూ7500, అలాగే బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచిన విజయనగరం విశాఖపట్నం జిల్లాల చెందిన జట్టులకు 5000 రూపాయలు చొప్పున, బాలికల విభాగంలో మూడో స్థానంలో నిలిచిన ప్రకాశం, నెల్లూరు జిల్లా జట్టులకు 5000 రూపాయలు చొప్పున, ఖో ఖో క్రీడాకారుల శిక్షణ కోసం మరో 40 వేల రూపాయలు అందజేస్తా నని ఎంపీ హామీ ఇచ్చారు. విజేతల ఆర్థిక నజరానాకు సంబంధించి నగదును, మంగళ వారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు జిల్లా, డి ఎస్ డి ఓ బాలాజీ, కోచ్ రాజేష్ లకు ఎంపీ నగదును అంద జేశారు. ఈ ప్రోత్సాహ నగదును తన రాదే కన్స్ట్రక్షన్స్ ద్వారా అందిస్తున్నానని, అలాగే క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందజే స్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కాజూర్ శీన, సీనియర్ క్రీడాకారులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పైకి వస్తున్న కరెంటు భూతాన్ని తరమండి

**- ట్రూ ఆఫ్ చార్జీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పెంచనున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించుకోవాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు డిమాండ్**

**చిత్తూరు- సూర్య వాస్తవం :** ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలుపెంచడానికి వ్యతిరేకంగా మంగళ వారం గాంధీ రోడ్‌లోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే అనేక పన్నుల రూపంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు అతలాకుతలానికి ఇబ్బందులు గురి అవుతున్న తరుణంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు, రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఒకపక్క పెరుగు తున్న సామాన్య మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు వాడుకున్న విద్యుత్ యూనిట్లకు కు వినియోగదారులు డబ్బులు చెల్లిస్తున్న ఎప్పుడు ఉపయో గించిన విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు చెల్లించమనడం ఎంతవరకు సమంజసమని సూటిగా ప్రశ్నించారు , తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు కరెంట్ చార్జీలో పెంచబోము ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేస్తాం సామాన్య మధ్యతరగతి ప్రజల పైన విద్యుత్ భారాన్ని మోపమని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే కరెంట్ చార్జీలను పెంచడం న్యాయమా ?ధర్మమా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు ? గతంలో కరెంట్ విద్యుత్ ఛార్జింగ్ పెంచడంతో పెద్ద ఎత్తున ఉద్యమం జరిగిందని అలాంటి ఉద్యమాలు రాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించి ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న కరెంట్ చార్జీలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మంగళవారం జరిగిన ధర్నా కార్యక్రమంలో వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వదిలిన కరెంటు భూతాన్ని తరిమేయండి అనే నినాదంతో ముఖానికి భూతాల బొమ్మ మాస్క్ ధరించి కరెంటు భూతాన్ని తరిమేయండి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోపీనాథ్, మణి, ఆరుముఖం రెడ్డి, దాసరి చంద్ర ,విజయ గౌరీ, రమాదేవి, కోమల, కవిత, లత రెడ్డి, మునిరత్నం నాయుడు, దామోదరం,ప్రియా, రఘు, చంద్రయ్య , గజేంద్ర బాబు,రమేష్ బాబు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ మొదటి వారంలో నైపుణ్య గణన ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు- సూర్యా వాస్తవం :** గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన సర్వే జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నైపుణ్య గణన పై జిల్లా కలెక్టర్ ఎం పి డి ఓలు, సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల, మున్సిపల్ స్థాయిలో ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో నైపుణ్య గణన పై సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర సమాచారం తీసుకోవడం జరుగుతుంది, దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సెర్వే లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటిపి మరియు బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీ ఐహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్య యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 70 నుంచి 80 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తి చేసే వీలు కలుగుతుందన్నారు. చిత్తూరు జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, ఈ సమావేశం లో డి ఎం %%హెచ్ ఓ డా.ప్రభావతి దేవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మజ, ఏ పి ఎస్ ఎస్ డి సి సీనియర్ మేనేజర్ యస్.శ్యామ్ మోహన్, డిఎస్డిఒ గుణశేఖర్, స్కిల్ సెన్సస్ మాస్టర్ ట్రైనర్ నాగ భూషణం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నూతన డిఆర్ఓగా కె.మోహన్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**చిత్తూరు- సూర్యా వాస్తవం :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లాకు జిల్లా రెవెన్యూ అధికారిగా కేటాయించబడిన కె. మోహన్ కుమార్ మంగళవారం మధ్యా హ్నం జిల్లా సచివాలయంలోని డి ఆర్ ఓ ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పదవీ స్వీకరణ అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరణ సందర్భంగా కాణిపాకం దేవస్థానం వేద పండితులు వేద ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, వివిధ సెక్షన్ల సూపరిం టెండెంట్లు, సిబ్బంది డిఆర్ఓను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

# రీ సర్వే సమస్యలపై రైతులకు అవగాహన



**తవణంపల్లి - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం ఈచనేరి రాములవారి గుడి ఆవరణంలో మండల తహసిల్దార్ సుధాకర్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కారమే గ్రామ సభ ఉద్దేశ్యమని భూముల రీ సర్వే లో ఎదుర్కొన్న సమస్యలను తప్పులను సరిదిద్దడం కోసమే రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరిగిందని మండల రీ సర్వే డిటి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం డిటి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి రైతు భూ సమస్యలు పరిష్కరించడమే గ్రామసభ ఉదేశమని రైతులు ఎవరు ఆందోళన చెందడం అవసరం లేదని అందరి సమస్యలను విచారణ చేసి పరిష్కరిస్తామనితెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ మండల సర్వే మురళీకృష్ణ వీఆర్వో వెంకటముని గ్రామ సర్వేలు షణ్ముగం బాబు ప్రశాంత్ బాలాజీ పయని శ్రావణ్ తేజశ్రీ శైలజ భార్గవి వీఆర్ఏ రెడ్డప్ప గ్రామ సర్పంచి రైతులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వాదించిన రామ్ తేజ్ గౌడ్



**పామిడి- సూర్య వాస్తవం :** మంగళవారం రోజున గుంతకల్లు మున్సిపాలిటీలోని ఆంథోని స్ట్రీట్ వాస్తవ్యులు జీలాన్ పిలుపుమేరకు వివాహ మహోత్సవ కార్యక్రమానికి యువ నాయకుడు ఆర్. రామ్ తేజ్ గౌడ్ పామిడి మండలం ఎద్దుల పల్లె రోడ్డు రైల్వే గేట్ దగ్గర రహమత్ కళ్యాణమండపం నందు ముఖ్యఅతిధిగా హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# బొలిశెట్టి శ్రీనివాస్‌ని కలిసిన జనసేన నాయకుడు మణికంఠ

**గుత్తి-సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం, జనసేన నాయకుడు సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ, తాడేపల్లిగూడెం నియోజకవర్గం, శాసనసభ్యులు జనసేన పార్టీ ఫైర్ బ్రాండ్ అయినటువంటి బొలిశెట్టి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు.



# భోగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఆర్ఆర్ రమేష్



**పామిడి- సూర్య వాస్తవం:** పామిడి ప్రజలు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు, స్వయంభూ శ్రీ భోగేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులను గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులైన ఆలయగర్భగుడి,ప్రధాన,ద్వారం,రాజగోపురం నిర్మాణం పనులను ఆలయ కార్యనిర్వహణాధికారితో కలసి పరిశీలించి తగు సూచనలు చేశారు. భక్తులకు అనుగుణంగా పనుల జరగాలని సూచించారు.

# సభ్యత్వ నమోదులో పామిడిని నెంబర్ వన్‌గా చేస్తాం



**పామిడి -సూర్యవాస్తవం :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి నగర పంచాయతీ లోని ఒకటి,రెండు వార్డులు కొండాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపిటీసీ జింకల సంజీవ, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి పసుల శ్రీరాములు, జిల్లా తెలుగుయువత కార్యదర్శి కరూరు శివ శంకర్, టౌన్ యూత్ లీడర్ 4 వార్డు రవి, కాలాపురం సుంకిరెడ్డి కొండాపురం గ్రామస్థులు వలిపి రామాంజినేయులు, రంగస్వామి, మండ్ల రాజు, శ్రీరాములు, ప్రసాద్, మారుతి, రంగా, సెక్షవాలి, వై. రమేష్, నరసప్ప, లక్ష్మన్న, లక్ష్మయ్య, ఐటీడీపి సభ్యులు ఆవుల శివ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం కార్యకర్తలకు ఓ వరం

## - మండల కన్వీనర్ ముసల్ రెడ్డి



**పామిడి రూరల్-సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబానికి భరోసా రూ.100 రుసుముతో సభ్యత్వ నమోదు చేసుకోవా లని, పామిడి పట్టణ టిడిపి మండల కన్వీనర్ ముసల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎదురూరు గ్రామంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం పాల్గొని ప్రమాదవశాత్తు మరణించిన వారికీ బీమా సహాయం 2 లక్షల ఉండేదని ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని మీ కుటుంబలకు భద్రత ఉంటుందని వెల్లడించారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన పిల్లల కోసం ఉన్నత చదువులు అందిస్తుందని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమంలో ఎదురూరు సుంకప్ప, నాయుడు, రామాంజనేయులు సూరి, టీడీపీ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు ఆర్థికసాయం



**నార్పల - సూర్య వాస్తవం:** గూగూడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు గూగూడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారు కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూగూడులో చదువుతున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రతిభావంతులైన 7 తరగతివిద్యార్థిని బి.సింధు, 8 తరగతి విద్యార్థిని బి.రాజ సులోచన, 9వ తరగతి విద్యార్థిని డి. పావనిలకు 5000 రూపాయలు చొప్పున బ్యాంక్ మేనేజర్ నాగరాజు ఆర్థిక సహాయం అందించారు. వారి విద్యాభివృద్ధికి కృషి చేయుచున్న , బ్యాంకు మేనేజర్ బి నాగరాజు, మాత్యుస్, కేశవ కుమార్ బ్యాంక్ సిబ్బందికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. మదన్ మోహన్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు పకీరప్ప ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనార్టీ మహిళలకు అండగా ఐఎంఎం ఆర్గనైజేషన్

## - జనశక్తి నగర్‌లో మహిళా కమిటీ ఎన్నిక



**అనంతపురం క్రైం- సూర్య వాస్తవం:** మంగళవారం నాడు అనంతపురం పట్టణంలోని స్థానిక జనశక్తి నగర్‌లో ఐఎంఎం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎంఎం మహబూబ్ బాషా మాట్లాడుతూ..... ముస్లిం మైనార్టీలకు, మహిళలకు ఐ ఎమ్ ఎమ్ ఆర్గనైజేషన్ అండగా ఉంటుందని ఇకనుండి అన్ని వార్డులో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మహిళా కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలు ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారభించారు. అనంతరం ఎస్పీ సైతం జనరల్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచితంగా ఈసిజి, 2 డి ఎకో, డెంటల్, కంటి పరీక్షలు, బిపి, తదితర పరీక్షలు ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వ తేదీ వరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా... ఉచిత మెగా మెడికల్ క్యాంపును పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటుచేయటం జరిగిందని తెలియజేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడు కున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితు లు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని





పేర్కొన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు.

అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచు కోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి వైద్య సేవలు అందించిన వైద్యులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, ఎస్బీ సి.ఐ ధరణీకిశోర్, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా సర్వజన ఆసుపత్రి, కిమ్స్ సవీర, యాపిల్ డెంటల్ ఆసుపత్రుల నుండీ డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ సౌజన్య, డాక్టర్ భవానీశంకర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ రామ్ ... ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, ఆర్ ఎస్ఐలు జాఫర్, మగ్బుల్, రమేష్ నాయక్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి గురైన చరవాణిల చేధింపులో అనంత పోలీసులు టాప్

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** సెల్ ఫోన్ల రికవరీలో 10 వేల మైలురాయి దాటారు అనంత పోలీసులు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ మార్క్ చూపించారు ... సెల్ ఫోన్ల రికవరీలో దేశంలోనే అనంత పోలీసులు టాప్ స్థానంలో నిలబెట్టారు. మంగళవారం నాడు అందజేసిన వాటితో కలిపి ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 10,195... వీటన్నింటి విలువ సుమారు రూ 18.85 కోట్లు.అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో రికవరీ మొబైల్ ఫోన్ల మేళా నిర్వహించి రూ.3.45 కోట్ల విలువ చేసే 1309 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసారు జిల్లా ఎస్పీ. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు ఇక దొరకవని ఆశలు వదలిన సెల్ ఫోన్లను పోలీసుల ద్వారా అందుకుని జిల్లా పోలీసుశాఖ పట్ల హర్షం వ్యక్తం చేసరు బాధిత ప్రజలు.జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడకుండా మొబైల్ ఫోన్ రికవరీ చేశారు జిల్లా పోలీసులు.ఇప్పటి వరకు అందజేసిన 10,195 మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లావాసులకు- 6504, శ్రీ సత్య సాయి -1012, కర్నూలు- 589, కడప-401, చిత్తూరు-92, గుంటూరు-81, తిరుపతి-55, నెల్లూరు-53, తూర్పు గోదావరి-38, ప్రకాశం-36, కృష్ణ-35, పశ్చిమ గోదావరి-33, విజయవాడ-28, విజయనగరం-21, కాకినాడ-18, శ్రీకాకుళం-15, ఏలూరు-12, ఒంగోలు-09, విశాఖపట్నం-





07... మరియు కర్నాటక -415, తెలంగాణ-385, కేరళ-93, తమిళనాడు-71, మహరాష్ట్ర-60, పశ్చిమ బెంగాల్ -39, ఉత్తరప్రదేశ్ - 19, బీహార్-15, అస్సాం-13, రాజస్థాన్-11, ఒడిస్సా-09, గుజరాత్-08, మధ్యప్రదేశ్-05, హర్యాన-03, జమ్ము కాశ్మీర్-03, ఛత్తీస్ ఘడ్-02, జార్కండ్-02, డెహ్రాడూన్-01, డిల్లీ-01, పంజాబ్-01...ఇప్పటి వరకు రికవరీ చేసి అందజేసిన 10,195 ఫోన్లలో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలోని బాధితులకు ముట్టజెప్పిన ఫోన్లు 1156... మన రాష్ట్రంలోని 19 జిల్లాల బాధితులకు అందజేసినవి 2,535... రికవరీ చేసి అందజేసిన మొబైల్ ఫోన్లు ధర రూ. 499 నుండీ రూ 1,41,000/- వరకు ఉన్నాయన్నారు.సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, షేక్ జాకీర్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటికి బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయించాలి

## - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ నాగేంద్ర కుమార్



**రాయదుర్గం టౌన్ - సూర్య వాస్తవం:** రాయదుర్గం పట్టణంలో సమైక్యాంధ్ర భవన్లో జరిగినటువంటి సమావేశంలో , జిల్లాలో సాగునీటికై నవంబర్లో కేటాయించే బడ్జెట్లో పదివేల కోట్ల రూపాయలను కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సమైక్యాంధ్ర భవనంలో రాయదుర్గం, కనేకల్ ,గుమ్మగట్ట ,డి హీరేహాళ్ మండలాల సిపిఎం నాయకులతో ప్రాంతీయ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు పండిస్తున్న పంటలకు సకాలంలో సాగునీరు అందకపోవడంతో రైతాంగం పంటలను ఎండ గట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. తుంగభద్ర జలాశయంలో జిల్లాకు అవసరమైన అన్ని సాగునీరు ఉన్నప్పటికీ ఆ నీటిని ఉపయోగించుకోవడంలో జిల్లా పాలకులు అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని తెలిపారు. అదేవిధంగా హెచ్ ఎల్ సి ఆధునికరణ పనులు సకాలంలో పూర్తికాక పోవడంతో ఆయకట్టు రైతులు తమ పంటలకు సాగునీరు అందక తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని కనీసం ఈ కూటమి ప్రభుత్వమైన రైతులకు సరిపడా సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రాంతంలో ఉన్నటువంటి జీన్స్ పరిశ్రమ అభివృద్ధి కొరకు తగిన నిధులను కేటాయించి జీన్స్ పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలని పాలకులను కోరారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలను స్థాపించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. రాయదుర్గం ప్రాంతంలో సాగునీరు- తాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను నిర్వహిస్తామని ఈ పోరాటాలలో రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం రాయదుర్గం, కనేకల్, గుమ్మగట్ట, డి హీరేహాల్ మండలాల ప్రాంతీయ కమిటీ కన్వీనర్‌గా బి మల్లికార్జున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా మధు, శివ, తిమ్మరాజు ,లోకేష్, ఎం మల్లికార్జున, కే నాగరాజు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నాగరాజు, అంజి, ఆటో ఆంజనేయులు, రమేష్, కృష్ణ నాయక్, మునిస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల్లో రక్తదానం గొప్పది

## - ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

## - ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం :** అన్ని దానాల్లో కంటే రక్తదానం చాలా గొప్పదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సీఐ శ్రీధర్, రామగిరి ఎస్.ఐ.సుధాకర్ యాదవ్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని పరిటాల శ్రీరామ్, డిఎస్పి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.శ్రీధర్, ఎస్.ఐ. సుధాకర్ యాదవ్ గార్లతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా రక్తదాన శిబిరంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. గతంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా కూడా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అన్నదానం, విద్యాదానం ఇలా అన్ని దానాల కంటే ప్రాణాలు నిలిపే రక్తదానమే మిన్న అని ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అవసరాల నేపథ్యంలో చాలా మంది రక్తం లేక చనిపోతున్నారని.. రక్తం సరైన సమయంలో అందిస్తే ప్రాణాలు నిలబెట్టవచ్చున్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీసులు విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తుంటారని... ఇలా వారు సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం అభినందనీయమన్నారు. అమరవీరులను స్మరించుకోవడమే కాకుండా ... పోలీసులు అందించే సేవలు గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.



# ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌ను కలిసిన కిరణ్




**ప్యాపిలి– సూర్య వాస్తవం:** మంగళవారం రోజున విజయవాడలో ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని ప్యాపిలి మండలం హుసేనాపురం గ్రామం గుండాల కిరణ్ కుమార్ పుష్ప గుచ్చం మిచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

# శబరిమలకు పాదయాత్రలో గురుస్వాములు



**పత్తికొండ - సూర్య వాస్తవం :** ఆదోని నుండి శబరిమల16వ సారి పాదయాత్ర చేశారు. గురుస్వామి శ్రీనివాస్ ఆచారి ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమై అనంతపురం, బెంగుళూరుమీదుగా సెలమ్, డిండిగల్,, తేని, కుంబ్లీ, పులిమేడ్ మీదుగా, నెలరోజులు లో శబరిమల సన్నిధానం చేరుకుంటామని తెలిపారు. ఈ యాత్రలో, స్వాములు, పంపారెడ్డి స్వామి, మల్లి స్వామి, ప్రహల్లాద స్వామి, రంగన్నస్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి ఇంకా మొత్తం 15 మంది స్వాములు ఈ పాదయాత్ర లో బయలుదేరారు.



# మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన యువ నాయకులు



**డోన్ –సూర్య వాస్తవం :** మంగళవారం రోజున బనగానపల్లెలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి బి సి జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ కుమార్ రెడ్డి అదేవిధంగాఎం ఎస్ ఆర్ యూత్ నాయకులు కలవడం జరిగింది.

# డబ్బులిస్తే ఉద్యోగాలు రావు

## - జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్



**కర్నూలు - సూర్య వాస్తవం:** పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయనీ డబ్బులతో రావు అన్నారు.కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్.ఏ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావని నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి, డబ్బులు ఇచ్చి, మోస పోవద్దన్నారు.దళారాలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి, నమ్మించి ... మోసాలు చేస్తారు జాగ్రత్త ...నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలు చేస్తున్నారని పలువురు బాధితులు కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ దృష్టికి వచ్చారు.నిందితులపై చర్య లు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా ప్రజలు , నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మంగళవారం విజ్ఞప్తి చేశారు.ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ...ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు.సాఫ్ట్ వేర్ జాబ్స్, బ్యాంకులలో ఉద్యోగాలు, సచివాలయాలలో ఉద్యోగాలు, హోంగార్డ్సు ఉద్యోగాలు, ఫుడ్ కార్పోరేషన్‌లో ఉద్యో గాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఏ ఉద్యోగం అయినా మధ్యవర్తుల ద్వారా రాదన్నారు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి నమ్మిమోసపోవద్ద న్నారు. అమాయకులనే లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నా రన్నారు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్లో ముందుస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థు లకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

## - ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జే అశోక్




**డోన్– సూర్య వాస్తవం :**

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్లో ఉన్న విద్యా దీవెన,వసతి దీవెన పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని,విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జే.అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పూర్తిగా అధ్వానంగా తయారయ్యాయని విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేకుండా పోతుందని ప్రభుత్వాలు విద్యార్థులకు, అందించాల్సినటువంటి పథకాలు అందక అనేకమంది విద్యార్థిని విద్యార్థులు చదు వులకు దూరమైపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించాల్సిన విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలు 3480 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని, సంక్షేమ హాస్టల్‌కి సొంత భవనాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అరకొరగా సంక్షేమ హాస్టళ్లకు కొంత భవనాలు ఉన్న అవి నేడు శిథిలవస్థకు తయారై విద్యార్థులు ఉండలేని పరిస్థితి దాపురించింది ఏ సమయంలో ఎక్కడ కూలుతాయో తెలియక అనేకమంది హాస్టల్ విద్యార్థులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వారు అన్నారు విద్యార్థులకు అందిస్తున్న మేస్ ఛార్జీలు నేటి ధరలకు ప్రభుత్వ అందిస్తున్న మేస్ చార్జీలకు ఎక్కడ పొంతనలేదని నేటి ధరలకు అనుగుణంగా 3000 రూపాయలు ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో అందిస్తున్న విధంగా ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలనారు రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల సందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరుతో 15 వేల రూపాయలు ఇస్తామన హామీ ప్రకారం ఈ విద్యా సంవత్సరం నుండే తల్లికి వందనం పథకం కింద తక్షణమే ప్రతి విద్యార్థి కి 15000 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిన్ని ఉధృత పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మాసూమ్, శరత్, నవదీప్, అక్బర్ బాషా, రంగనాయకులు, విజయ్ కుమార్, రాజేంద్రనాథ్, మహేంద్ర, సుకుమార్, మధుసూదన్, సుదర్శన్, రాజేష్ లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ పనితీరు కనబరిచిన డీఆర్ఓ పుల్లయ్య

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు– సూర్యా వాస్తవం :**

బదిలీ పై వెళుతున్న డీఆర్ఓ పుల్లయ్య జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచి అంకిత భావంతో పనిచేశారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా రెవెన్యూ అసోషియేషన్, కలెక్టరేట్ యూనిట్ వారిచే బదిలీ పై వెళుతున్న డిఆర్ఓ పుల్లయ్య కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ... డి ఆర్ ఓ పుల్లయ్య కు ఆరోగ్య సమస్యలు వున్నా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కి భరోసా గా ఉంటూ అంకిత భావంతో పనిచేశారని అభినందించారు.కలెక్టరేట్, వివిధ సెక్షన్ల ల పర్యవేక్షకులు తో అందరి అధికారులు తో సమన్వయం తో కలసి పనిచేశారని తెలిపారు. ఎక్కడా ఏ కంప్లైన్ లేకుండా భాద్యతతో పని చేశా రని తద్వారా పరిపాలనలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలన సజావుగా సాగేందుకు కృషి చేశారని తెలిపారు.ఫైల్స్ ను ఎప్పటికప్పుడు పై అధికారులకు పంపడం,ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో సమన్వయం తో పని చేశారని తెలిపారు.

బదిలీ పై వెళ్తున్న డిఆర్ఓ బి.పుల్లయ్య మాట్లాడుతూ.. తాను చాలామంది కలెక్టర్ల దగ్గర పని చేశానని మరియు వారి ఆలోచనలకు అను గుణంగా పనిచేసానని మరి ఇప్పుడు ప్రత్యే కంగా మన కలెక్టర్ దగ్గర పని చేయడం అదృష్టం అన్నారు. మన కలెక్టర్ ఎవరినీ కూడా నొప్పించకుండా వారితో పనులు చేయిస్తారన్నారు. జిల్లాలో పనిచేసినన్ని రోజులు కలెక్టరేట్ లో ఉన్నటువంటి సిబ్బంది అందించిన సంపూర్ణ సహకారం మరువలేనిదని అందరికీ ధన్యవాదాలు తెలిపారు.తన వీడ్కోలు సమావేశానికి కలెక్టరు వచ్చి నా పనితీరును అభినందించడం నాకు ఎంతో సంతోషమని కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఈ జిల్లాకు వచ్చి నాలుగైదు నెలలు గడిచిన ప్పటికీ ప్రజలలో ఎంత బలమైన ముద్ర వేసు కున్నారని, గతంలో పని చేసిన టువంటి జిల్లాలలో కూడా ప్రజల కలెక్టర్ గా పేరు పొందారని, కలెక్టర్ ను స్ఫూర్తిగా తీసుకొని పనిచేస్తానన్నారు. బదిలీపై వెళు న్న డి ఆర్ ఓ జిల్లాలో కొద్దికాలం పని చేసిన ఎలక్షన్స్ సమయంలో అందరితో సమన్వయం చేసుకుంటూ పని చేశారని, వీరికి చక్కటి ఆయురారోగ్యానికి వారికి వారి కుటుంబానికి ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బదిలీ పై వెళ్తున్న డి ఆర్ ఓ ను కలెక్టర్ సన్మానించి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో డి ఎస్ ఓ శంకరన్, ఎస్ సీ, ఎస్ టీ, బిసి, సంక్షేమ శాఖల అధికారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ భాష, మూర్తి, కలెక్టరేట్ ఏ ఓ కులశేఖర్, రెవెన్యూ అసోషియేషన్, కలెక్టరేట్ యూనిట్ – పార్థసారథి, రాజు, కలెక్టరేట్ లోని వివిద సెక్షన్ల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.



# మొదటి బోర్డ్ మీటింగ్‌లో పాల్గొన్న ఏపిఎస్ఎస్ డిసి ఎల్ చైర్మన్

**డోన్ –సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత వారి ఆధ్వర్యంలో విజయవాడలో ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ నందు మొదటి "బోర్డ్ మీటింగ్" నిర్వహించడమైనది. గతంలో నుండి ఇప్పటి వరకు జరుగుతున్న సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ మీటింగ్ లలో ఇది 219వది ఈ బోర్డ్ మీటింగ్‌లో విత్తనాల టెండర్లు రబీ 2024-25 , స్టాండింగ్ కౌన్సిల్, కంపెనీ షేర్స్, సబ్ కమిటీ మీటింగ్ అసెప్టింగ్ , ఉద్యోగుల డిఏ రెండు విడతలు, గత బోర్డ్ మీటింగ్‌లో జరిగిన అంశాలు, మొదలగు అంశాల గురించి డిస్కర్షన్ చేసుకున్నారు. ఈ బోర్డ్ మీటింగ్‌లో ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్.ఢిల్లిరావు రాష్ట్ర సీడ్స్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ కమతం కాటమయ్య, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ లిమిటెడ్ డైరెక్టర్ జగదీశ్వరి, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.మోహన్ ఏన్ జిఆర్ఏయు, డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ ఇంచార్జ డాక్టర్ పివి సత్యనారాయణ పాల్గొన్నారు.

# 11 మంది ఎఎస్ఐలకు పదోన్నతులు



**కర్నూలు - సూర్య వాస్తవం:** రాయలసీమ రేంజ్ లోని అనంతపురం జిల్లాకు చెందిన 4 గురికి, సత్యసాయి జిల్లాకు చెందిన 7 మంది ఎఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతులు పొం దారు. ఈ సంధర్బంగా మంగళవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని , మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలని , విధులలో మంచి ప్రతిభ కనబరచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ సూచించారు. వీరందరూ 1990 బ్యాచ్‌కు చెందినవారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2025 ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

## - జిల్లాలో ఓటర్ల సంఖ్య 15,66,502 . .

## - జిల్లా రెవెన్యూ అధికారి



**చిత్తూరు– సూర్య వాస్తవం :** జిల్లాకు సంబంధించి 2025 – ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని, ముసాయిదా జాబితా ఏ ఆర్ ఓ లు, పోలింగ్ కేంద్రాలు, బి ఎల్ ఓ ల వద్ద అందుబాటులో ఉంటాయని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు. మంగళ వారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ సమావేశ మందిరం లో ప్రత్యేక సంక్షిప్త సవరణ – 2025. ముసా యిదా ఓటర్ల జాబితా విడు దలపై డిఆర్ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ – 2025 లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని, అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వ తేది వరకు క్లెయిమ్ లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని తెలిపారు. నవంబర్ 11, 10, 23 మరియు 24 వ తేదీలలో ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు గా నమోదు చేయడానికి కళాశాలలు, గ్రామ, మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 12 లోపు క్లెయిములు, అభ్యంతరాలను పరిష్కరించడం జరు గుతుందన్నారు. 2025 జనవరి 06న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుంద న్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,269 పోలింగ్ లొకేషన్ లలో 1,776 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పురుష ఓటర్లు 7,71,264, స్త్రీ ఓటర్లు 7,95,165 మరియు హిజ్రాలు 73 మొత్తం 15,66,502 ఓటర్లు ఉన్నారన్నారు. సర్వీస్ ఓటర్లకు సంబంధించి 3,214 మంది పురుషులు, 92 మంది స్త్రీలు మొత్తం 3,306 మంది ఉన్నారని, విభిన్న ప్రతిభావంతుల 23,503, 18-19 సం. ల మధ్య 19,544 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు– ఆమ్ ఆద్మీ పార్టీ – బాలసుబ్రమణ్యం, బహుజన్ సమాజ పార్టీ–భాస్కర్, బిజెపి– అట్లూరి శ్రీనివాసులు టిడిపి వి. సురేంద్ర కుమార్, సిపిఐ(ఎం)– గంగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్– పరదేశి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అమర వీరుల వారోత్సవాల్లో రక్తదాన శిబిరం



**టెక్కలి - సూర్య వాస్తవం:** టెక్కలి పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో జేమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో స్థానిక దుర్గాభవాని కళ్యాణమండపం, టెక్కలిలో పోలీస్ సిబ్బంది మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పోలీస్ సిబ్బంది, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసే రక్తదాతలకు పోలీస్ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్థిక సహాయం



**టెక్కలి - సూర్య వాస్తవం:** శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం నరసంగపల్లి గ్రామానికి చెందిన నిరుపేదరాలు అయినటువంటి పల్ల ముద్దమ్మ ఇటీవల యాక్సిడెంట్లో గాయపడి ఇంటికే పరిమితమైన ఆమె పరిస్థితి గమనించి అదే గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులు 10,200/- ఆమె మెడికల్ సహాయర్థమై ఆర్థిక సహాయాన్ని ఆమెకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమం కి బొల్ల సింహాచలం మద్దిలి కృష్ణారావు, బొల్లలోకు, మద్దిలి డిల్లేశ్వరరావు, బొల్ల.తిరుపతిరావు, పల్ల ధనరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క సహాయం అందుకున్న ముద్దమ్మ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసింది.

## గ్రామ పంచాయతీకి భూమి పూజ

### - సర్పంచ్ భాగ్యరత్న



**కోడుమూరు - సూర్య వాస్తవం:** మంగళవారం నాడు కోడుమూరు నియోజకవర్గం లోని గ్రామ పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో శాంతి నగర్, బిసి కాలనీలో కోట వీధుల్లో సి సి రోడ్లు డ్రైనేజి లకు భూమి పూజ చేసారు సర్పంచ్ భాగ్యరత్న జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, ఎంపీటీసీ, అనురాధ, వార్డు మెంబర్లు కురువ మాదన్న,లింగన్న,రవి, విష్ణు దాస్, రాజు, కౌలుట్లయ్య, సర్పంచ్ భర్త ఆంధ్రయ్య, లింగమయ్య, మల్లారెడ్డి రమేష్ నాయడు, కృష్ణారెడ్డి, రవిరెడ్డి, తేనేశ్వర్ రెడ్డి, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి



**గుంతకల్లు టౌన్ - సూర్య వాస్తవం:** నెలలో నిర్వహించిన క్యాట్ మొదటి లెవెల్ పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయదుంది మోగించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక గుంతకల్లు పట్టణంలో గల పి అండ్ టి కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ 2 విజయోత్సవ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలు శ్రీ చైతన్య విద్యార్థులు 44 మందిలో మాథ్స్ విభాగంలో ఐదు మంది, ఫిజిక్స్ విభాగంలో 18 మంది, కెమిస్ట్రీలో 21 మంది అర్హత సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడం కోసం ఇటువంటి పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఇటువంటి పరీక్షలలో చురుగ్గా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ జాన్ విన్సెంట్, సి ఇంచార్జ్ హుస్సేన్, ప్రైమరీ ఇన్చార్జ్ హేమావతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై డీఐజీ సమీక్ష

**కర్నూలు - సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా పరిధిలో ఉన్న పెండింగ్ కేసులపై కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ మంగళవారం సమీక్ష చేశారు. ముందుగా నంద్యాలకు వచ్చిన ఆయనకు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఘన స్వాగతం పలికారు.సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. కేసుల పరిష్కారంలో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## వ్యభిచార గృహంపై పోలీసులు ఉక్కుపాదం

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణంలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేశారు. నాల్గవ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఎస్సై విజయభాస్కర్ నాయుడు కు సమాచారం అందింది. ఆయన సమాచారం అందిన వెంటనే వ్యభిచార గృహం పై దాడి చేసి... వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక మహిళను ఆమెతో పాటు మరొక వ్యక్తిని, విటుడిని అదుపులోకి తీసుకొని మరొక ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఎవరైనా అసలు కఠిన చర్యలు తప్పవని ఎస్సై విజయభాస్కర్ నాయుడు తీవ్రంగా హెచ్చరించారు.

# మున్సిపల్ స్థలాలు ధారాదత్తం చేస్తే ఊరుకోం



**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ లో లలితానగర్ లో ప్రభుత్వ స్థలం కుదింపును మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా ఖండించారు.తులసివనం లో భూమా కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కౌన్సిల్ సభ్యులు,అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ లో లలితా నగర్ లో ప్రవేటు వ్యక్తులకు మున్సిపల్ స్థలం కుదించడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌన్సిల్ లో వైసిపి సభ్యులు అధికంగా ఉండడంతో ప్రభుత్వ స్థలాన్ని ప్రవేటు వ్యక్తులకు కుదించడం ప్రపంచంలోని వింతలో కౌన్సిల్ ఆమోదం ఒక వింత అని ఆరోపించారు.తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 80 అడుగుల రోడ్డు ఉన్న సమయంలో నిర్మాణాలు చేపట్టే సమయంలో అభ్యంతరం చెప్పడంతో అప్పట్లో నిలిపివేసిన విషయాన్ని గుర్తుచేశారు. మాస్టర్ ప్లాన్ లో ఉన్న 80 అడుగుల రోడ్డును 60 అడుగుల నుంచి ఇప్పుడు 30 అడుగులకు కుదించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అభివృద్ధికి ఆటంకం కాదని అన్నారు. గతంలో ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రోడ్డు వెడల్పు చేసి సమయంలో బాధితులకు నష్టపరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు చేశామని అన్నారు. ప్రస్తుతం ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేసుకునే వారికి ఒక న్యాయం,ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న బడా బాబులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.ప్రభుత్వ స్థలాన్ని ప్రవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుంటే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. న్యాయపోరాటం చేస్తామని,ఉన్నతాది అధికారుల దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు. ఈ స్థలం కుదించడంలో డబ్బులు చేతులు మారాయో, ఎందుకు కౌన్సిల్ లో ఆమోదం చేశారో విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఆ స్థలం 30 అడుగులు ఉందో ఇంకా తక్కువ ఉందో పరిశీలిస్తానని అన్నారు.పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో 30 అడుగులకు తక్కువ ఉన్న ప్రాంతాల్లో అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టే అధికారులు ఈ కుదింపు ఎలా సాధ్యం అని ప్రశ్నించారు.ఎక్కడైనా క్రింది నుంచి పైకి వెళతారు కానీ విచిత్రంగా పై నుంచి క్రిందికి దిగి కౌన్సిల్ ఆమోదం చేస్తున్నా కౌన్సిల్ సభ్యులు ఎందుకు ప్రశ్నించకపోయారో అర్థం అవుతోందని అన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పే కమిషనర్ రేపు ఆక్రమణలు తొలగించడానికి జేసిబి లు ఎలా తీసుకొని వెళతారు అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఎంత దూరం అయినా వెళతానని పేర్కొన్నారు.టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి మాట్లాడుతూ 30 అడుగులు కూడా లేదని, నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.స్థలంలో సూత్రధారులు, పాత్రధారులు అన్ని విషయాలు త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మాబు వలి,టీడీపీ క్లస్టర్ ఇంఛార్జి మాజీ కౌన్సిలర్ మంచాల విజయ భాస్కర్ రెడ్డ, మారం వినయ్ కుమార్,వార్డ్ ఇంఛార్జి నసీర బేగం, నంద్యాల పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం




**నంద్యాల - సూర్య వాస్తవం ప్రతినిధి:** ఇంటి స్థలాలు సాధించేలా అర్హులైన లబ్ధిదారులతో సచివాలయ స్థాయిలో వినతిపత్రాలివ్వాలని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కండని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు సిపిఐ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే సిపిఐ శత జయంతి ఉత్సవాల జయప్రదం కోసం అందరు పనిచేయాలని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీని కూడా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సిపిఐ పార్టీ ఉండేలా నిర్మాణం పెంచుకోవాలన్నారు. పార్టీ శాఖలను, ప్రజా సంఘాలను జిల్లా వ్యాప్తంగా విస్తృత పరిచేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి పట్టణానికి రెండు సెట్లు, గ్రామాల్లో మూడు ఇవ్వాలని నవంబర్ 18 వ తేదీన సచివాలయ స్థాయిలో అర్హత కలిగిన పేదలతో అర్జీలిచ్చే ఆందోళనలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను అమలు చేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. గతంలో చంద్రబాబు కట్టించిన టిడ్ కో గృహాలు తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.టిడ్కో గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అవి అందజేసేలా సిపిఐ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి సిపిఐ శత వసంతాల వేడుకలు చేసుకుంటుందని, అందుకు పార్టీ శ్రేణులు శతవసంతాలను ఘనంగా జరిగేలా కృషి చేయాలన్నారు. బలమైన పార్టీ నిర్మాణమే తక్షణ కర్తవ్యంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు భావించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంగం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ ధనుంజయుడు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, రమేష్ బాబు, సుబ్బారెడ్డి, సామెల్, హరినాథ్, డి. శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వై భార్గవ్, బాలకృష్ణ, ప్రతాప్, నరసింహులు, నారాయణ, జిలాని బాషా, ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి కే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

### - మంత్రి జనార్ధన్ రెడ్డి




**బనగానపల్లె - సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. బాధిత ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. మిగిలిన సమస్యలపై చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, వృద్ధులు, యువకులు, వికలాంగులు తరలిరాగా.. వారి సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వచ్చిన పలువురు కార్యకర్తలు, నాయకులు ఈ సందర్భంగా మంత్రిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# వరద బాధితులకు రూ.30 లక్షల సాయం




**బనగానపల్లె - సూర్య వాస్తవం:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 30 లక్షల చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి నంద్యాల మ్యుటువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ ఫెడరేషన్ (జిల్లా మహిళా సమాఖ్య) అందజేసింది. మంగళవారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని, డీఆర్డీఎ పీడీ శ్రీధర్ రెడ్డి, ఎపీఎం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘాల తరపున సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 30 లక్షల చెక్కును వారు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం రూ. 30 లక్షలు చెక్కును అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్న డ్వాక్రా మహిళా సంఘాలను, జిల్లా మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందరూ స్వచ్ఛందంగా కదిలి వచ్చి.. బాధితులను ఆదుకోవడం అభినందనీయమని మంత్రి తెలిపారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**సిద్దవటం - సూర్యవాస్తవం:** ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసి అమరవీరుల త్యాగాలు మరువలేనివని 11 వ ఏపీఎస్పీ బెటాలియన్ ఇంచార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప తెలిపారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఇంచార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ఆదేశాల మేరకు బెటాలియన్ నందు సెమినార్ / లెక్చరర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ లెక్చరర్ బి. గంగాధర్ ముఖ్య అతిధిగా విచ్చేసి “పోలీసులు యొక్క నిస్వార్ధ సేవలు, వారి యొక్క త్యాగాల” అనే అంశంపై ప్రసగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ ఏం. థియోఫిలాస, ఆర్ విల్సన్ కేర్ ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఎఆర్ఎస్ఐ లు, స్కూల్ విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటలో సమగ్ర ఎరువుల యాజమాన్యం

### - వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు - సూర్య వాస్తవం:** రైతులు పంటలు సాగు సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతుల్లో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నేలటూరు,పెద్ద జొన్నవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి, మినుము పంటలను పరిశీలించి గ్రామాల్లో రైతులతో సమావేశమై ప్రస్తుత పరిస్థితుల్లో వరి పైరులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, మినుము పంటలో తేమశాతము ఇటీవల కురిసిన వర్షాలకు అధిక కావడం వల్ల భూమిలో నుంచి పోషకాలు తీసుకోలేకపోగా పశువు రంగుగా మారి వేరు కుళ్ళు తెగులు వచ్చే అవకాశం ఉంది కావున 19: 19:19 లీటర్ నీటికి ఐదు గ్రాములు హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటరు పైరుపై పిచికారి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు రామ్ చరణ్, రైతులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులు

## ప్రభుత్వ రాయితీలను సద్వినియోగించుకోవాలి

### - వీవర్స్ హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఒంగోలు ఆర్.డి.డి వి. భీమయ్య



**సిద్దవటం - సూర్యవాస్తవం:** చేనేత కార్మికులు ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సహకాలను సద్వినియోగించుకోవాలని వీవర్స్ హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఒంగోలు ఆర్.డి.డి వి. భీమయ్య తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం -1 గ్రామపంచాయితీ, పార్వతీపురం గ్రామంలోని శ్రీ నాగమల్లిక వీవర్స్ కో- ఆపరేటివ్ - ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎం.డి. మల్లికార్జున ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వీవర్స్ హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఒంగోలు ఆర్.డి.డి వి. భీమయ్య, కడప ఏడి బి. పిచ్చేశ్వర్ రావు, ఏడిఓ రవిప్రకాష్ రెడ్డి, ఏడిఓ వనిత, ఏడిఓ సుబ్బనాయుడు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం వారు సాధారణ చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లుమ్స్ వారికి 500 యూనిట్లు ఉచితంగా కరెంట్, హెచ్ఐఎస్ స్కీం, త్రిఫ్ట్ ఫండ్, ఆర్ఎంఎస్ఎస్ 15 శాతం సబ్సిడీతో కూడిన సంఘాలు పునజ్జీవన గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్‌లో

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### - తనిఖీ చేసిన రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి



**కర్నూల్ - సూర్యవాస్తవం:** పోస్ట్ ఆఫీస్ లకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కర్నూల్ పోస్టల్ రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.పి. వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఆకస్మిక తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్‌లో పొదుపు ఖాతాను ఇన్సూరెన్స్ పాలసీలు పోస్టల్ బ్యాంకు సేవలు వంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అర్హులైన వారికి సుకన్య ఖాతాలు, పొదుపు ఖాతాలు తెరిచి వాటి తాలూకు ప్రయోజనాలు అందించాలని పోస్టల్ సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ బి. విశ్వనాథ్ తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులతో స్వచ్ఛభారత్

- దివాలి విత్ మై భారత్ స్వచ్ఛభారత్
- స్వచ్ఛ దివాలి శుభ దివాలి
- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్




**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరులోని వనిపెట రోడ్లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్పీ సురేష్ బాబు ఆదేశాల మేరకు బాల శివ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, జాతీయ సేవా పథకం ఉత్తమ అవార్డు గ్రహీత నేతాజీ సుభాష్ చంద్రబోస్ మహారాష్ట్ర ముంబై రాష్ట్ర అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవికళ్యాణ్ యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా, నెహ్రూ యువ కేంద్ర కడప జిల్లా కన్వీనర్ మణికంఠ మైదుకూరు అమ్మ సేవా సమితి వాగ్దానం శివశంకర్ ఆధ్వర్యంలో మైదుకూరు పట్టణంలో గల అగ్రికల్చర్ మార్కెట్ పరిసరాలను, అంకాలమ్మ గుడి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా బాధ్యులు మణికంఠ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్ఎస్ఎస్ యువకేంద్ర ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ పరిసరాలను, అంకాలమ్మ గుడి పరిసరాలను శుభ్రం చేయటం మంచి కార్యక్రమం అని వాలంటీర్లను అభినందించారు. జాతీయ సేవా పథకం ఉత్తమ అవార్డు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ సమాజసేవ కార్యక్రమాల ద్వారా స్వచ్ఛభారత్ బ్లడ్ డొనేషన్ పర్యావరణ పరిశుభ్రత మొక్కలు పెంచడం పల్లె ప్రాంత ప్రజలకు సేవ్ వాటర్ పరిసరాల పరిశుభ్రతతో కూడిన పలు విషయాలపై పల్లె పల్లెలో అవగాహన పెంచడం జరుగుతుందనిదేశ సేవలో పకృతి పర్యావరణాన్ని రచించవలసిన ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి పర్యావరణ సూచిని పెంచవలసిన బాధ్యత యువతపై ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి వాలంటీర్లపై ఎక్కువగా ఉందని నెహ్రూ యువ కేంద్ర అధికారి మణికంఠ, ఎన్జీవోస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు కలిసి మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయటం చాలా మంచి విషయమని, వాలంటీర్లు దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శ్రమదానం చేస్తున్నప్పుడు పాటల ద్వారా దేశభక్తిని పెంపొందించేలా యువతను ఉర్రూతలూగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, అమ్మ సేవా సమితి వాగ్దాడం శివశంకర్, ఎడవల్లి హరే రామ్, మాల కొండయ్య, విజయ్, మున్సిపాలిటీ వార్డ్ శానిటరీ సెక్రటరీ నవీన్ కుమార్, రైతు మార్కెటింగ్ సిబ్బంది. నెహ్రు యువ కేంద్ర వాలంటరీస్ పట్టుపోగుల సుబ్బారావు, వీర నరేష్, ఉపేంద్ర, శ్రీ బాల శివ కళాశాల ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, గంగులయ్య, మహబూబ్బాషా, అనిత పాల్గొన్నారు.

## హౌసింగ్ ఇన్‌ఛార్జ్ పీడీ

# అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



**రాయచోటి - సూర్య వాస్తవం:** రాయచోటి గ్రహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వల్లపు సాంబశివ అవినీతి అక్రమాల పై విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ, ఎం. ఎల్. లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా నాయకుడు మావులూరి విశ్వనాథ్ అన్నారు. స్థానిక. సిపిఐ,ఎం. ఎల్. లిబరేషన్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వల్లపు సాంబశివ ఆయన కింది స్థాయిలో పని చేసే అటెండర్లు. కంప్యూటర్ ఆపరేటర్లు మరియు వర్క్ ఇన్స్పెక్టర్ ల నుండిఆయనకుటుంబసభ్యుల. అకౌంట్లల్లో ఫోన్ ఫే ద్వారా లక్షలు రూపాయలు వేయించు కుంటున్నారని ఆయన ఆరోపించారు. అంతే కాకుండా రెండు సంవత్సరాల నుండి ఆయన కారును అద్దెకు తీసుకోకుండానే. ప్రతి నెల 40 వేల రుపాయూలు నకీలీ ఓచర్లుపెటి టతీసుకుంటున్నా రన్నారు. అంటే రెండు సంవత్సరాల నుండి ఇదే విధంగా ప్రభుత్వ సొమ్ము ను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రహ నిర్మాణ సంవస్థ. ప్రధాన కార్యాలయం విజయవాడు. నుండి ప్రతి మూడు. నెలలకు ఒకసారి అక్షరాల ఒక లక్షా ఇరవై వేల రూపాయలు. అన్నమయ్య జిల్లా గ్రహ నిర్మాణ సంస్థ కు ఖర్చుల కు వస్తుందన్నారు. అయితే ఆ డబ్బులు కూడా ఆయన దొంగ ఓచర్లు పెట్టి తీసుకుంటున్నారని ఆలోచించారు. వీటి అన్నిటి పైన ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా వివరాల్లోకి పోతే. ఆయన. బి సి. ఎ. వడ్డెర కులానికి చెందిన వారైతే. ఎస్టీ కులం పేరుతో ఫేక్ ధ్రువీకరణ స్రష్టించి. ప్రభుత్వ ఉద్యోగం పొందారన్నారు దీని పై విచారణ మొదలు పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రాయచోటి. రామాపురం గాలివీడు చిన్నమండ్యం సంబేపల్లె మండలాల్లో. కోట్లు రుపాయులు ప్రభుత్వ నిదులు దుర్వినియోగం చేశారన్నారు. ఈ రకంగా ఆయన అవినీతి అక్రమాల కు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. అందువలనే వల్లపు సాంబశివ పై విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు పూసపాటి రమణ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు తెలుగు మాధ్యమంలో నిర్వహించాలి



**మైదుకూరు - సూర్య వాస్తవం:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను తెలుగు మాధ్యమంలోని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా వికాస ఉద్యమ జిల్లా అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. మంగళవారం గానుగపెంట హనుమంతరావు విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఆంగ్లమాధ్యమం అమలు చేయాలంటూ ఉత్తర్వులించిందని, ఫలితంగా ఒకటి నుండి ఆరు తరగతులలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసిందన్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులలో అస్పష్టత ఏర్పడి అయోమయం నెలకొందన్నారు. దీనిపై పాఠశాల విద్యాశాఖ తక్షణం స్పందించి సందేహ నివృత్తి చేస్తూ ఉత్తర్వులివ్వాలని ఆయన కోరారు. కొన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యము, మరికొన్ని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో పరీక్షలు నిర్వహించడంతో, విద్యార్థుల్లో సందిగ్ధత ఏర్పడిందన్నారు. ఆంగ్ల, తెలుగు మాధ్యమాలలో, రెండింటిలో పరీక్షలు ఎలా నిర్వహిస్తారని హనుమంతరావు ప్రశ్నించారు. అధికార భాషా సంఘాన్ని తక్షణం ప్రకటించాలి కేవలం 20% కూడా అమలు కాని తెలుగు భాష అభివృద్ధికి, తక్షణం ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘాన్ని నియమించి, మాతృభాషకు పట్టం కట్టాలని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు కోరారు. అధికార భాషా సంఘానికి తగినన్ని నిధులు ఇచ్చి, అధికారాలు ఇవ్వాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరుతూ హనుమంతరావు లేఖలు వ్రాశారు.

# ఉపనిషత్తుల సారమే భాగవతం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** శ్రీమద్ భాగవతం వేద వేదాంతాల సారమని, ఉప నిషద్విజ్ఞానమని,మానవాళికి సాక్షాత్ భగవంతుడు ప్రసాదించిన వరమని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పాత కడపలో హిందూ ధర్మం సమాజ ప్రార్థన దేవాలయముల సంస్థ వారు నాగేంద్ర మహోదర స్వామి ఆశీస్సులతో ఏర్పాటు చేసిన ధార్మిక ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వ్యాసుని అష్టాదశ పురాణాల్లో భాగవతం విశిష్టమైందని, దీన్ని ఆంధ్రుల పుణ్యమా అన్నట్లు పోతన తేనెలొలుకు పదాలతో ఆంధ్ర లోకానికి అందించారని, ఇది భక్తి తత్వాన్ని, భగవతత్వాన్ని ఆవిష్కరించిందన్నారు. సభాధ్యక్షులు కాల్వ అర్జున్ రెడ్డి భాగవతం చదివితే మనం బాగుపడతామన్నారు. కవి మామిళ్ళ లోకనాథం ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించే వారికి భాగవతం కరదీపిక అన్నారు. మన సనాతన ధర్మం యొక్క ఆవశ్యకతను గురించి మాట్లాడారు. బీరం లక్ష్మిరెడ్డి,డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, ఏవీఎస్ రాజు, ఎలిశెట్టి గోపాల్,గుణిశెట్టి శ్రీనివాసులు, దిలీప్ జైన్లు మాట్లాడుతూ మానవునికి ఆధ్యాత్మిక జీవితం వల్ల కలిగే ప్రయోజనాల్ని తెలియజెప్పారు. సంస్థ చైర్మన్ సోమకళా నాథ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన కోలాటం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





- వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం
- ఆసుపత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి - సూర్య వాస్తవం:** వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి గ్రామప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో డయాలసిస్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు ప్రతిరోజు 100 మందికి డయాలసిస్ చేయడానికి నూతన డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో డయాలసిస్ చేయించుకోవాలంటే తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని నేడు మన ఏరియా ఆసుపత్రిలోనే డయాలసిస్ రోగులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మందికి మాత్రమే డయాలసిస్ చేసే సామర్థ్యం ఉండేదని డయాలసిస్ బాధితుల సౌకర్యార్థం 60 నుంచి 100 మందికి డయాలసిస్ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వైద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు. మనం తినే కల్తీ ఆహారం వల్ల అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు జనరల్ చెకప్ చేయించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 14 మండలాలకు మధ్యలో ఉందని దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చాలావరకు పేదవాళ్లు వస్తుంటారని వారిని ఆప్యాయతతో స్నేహపూర్వకంగా పలకరించి వైద్య సేవలందించాలన్నారు. మందుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రాబోయే ఆరు మాసాలలో ఆసుపత్రి లోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతిరోజు ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారు. హాస్పిటల్ లో రోజుకు ఎన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అత్యవసర సమయాలలో ఎవరెవరు పనిచేస్తున్నారు. ఏ సమయం నుండి వైద్య సర్వీసులు అందిస్తున్నారు. వైద్య పరికరాల కొరత ఏమైనా ఉందా తదితర అంశాలపై మంత్రి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు త్రాగునీరు అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు టాయిలెట్లు శుభ్రపరుస్తూ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, డాక్టర్లు నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ తింటే నష్టాలు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మనకు బయట షాప్ లో దొరికే ఎన్నో జంక్ స్నాక్ లలో ఇది కూడా ఒకటి. ఈ స్నాక్స్ అనేవి పూర్తిగా ఆరోగ్యానికి మంచివి కావు, అలా అనే తిన్న వెంటనే ఆరోగ్యం చెడిపోతుందా అంటే అదీ కాదు. అధికంగా తీసుకుంటే ఇవి హానికరం. కుర్ కురే వంటి స్నాక్స్ విషయానికి వస్తే ఇది పూర్తిగా ఫ్రై చేసినది, ఇలా ఫ్రై చేసినవి తినడం వల్ల ముందు మన జీర్ణాశయానికి సమస్య. అందువల్ల ఇవి అధికంగా తింటే జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. జంక్ ఫుడ్ లో ఏమి ఉంటుంది? ఏమి ఉండదు.

**క్యాలోరీలు:** తిండి శక్తినిస్తుంది. ఈ శక్తిని క్యాలోరీలు అంటారు. జంక్ ఫుడ్ లో క్యాలోరీల చిక్కదనం ఎక్కువగా ఉంటుంది. ఇవి తినేవారి శరీరాల్లో క్యాలోరీలు అవసరాన్ని మించి చేరుకుంటాయి. శరీరం వీటిని కొవ్వుగా మార్చుకుని దాచుకుంటుంది. వళ్ళు కొవ్వు పడితే అనేక అనర్థాలు. చక్కర, మైదా, తెల్ల బియ్యం లాంటి పిండి పదార్థాలు వీటిలో ప్రధానంగా క్యాలోరీలే ఉంటాయి. మిగతా పోషక పదార్థాలు ప్రోటీన్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు అంత ఉండవు. క్యాలోరీ చిక్కదనం ఎక్కువ. మితులు దాటటం సులభం. ఇవి అలవాటు చేసుకుంటే వళ్ళు కొవ్వు పడుతుంది, బరువు పెరుగుతుంది. శరీరానికి నేరుగా హాని కూడా జరగవచ్చును..వెన్న, నెయ్యి, వనస్పతి (డాల్డా) వీటిలోకూడా క్యాలోరీ చిక్కదనం ఎక్కువ. కొలెస్ట్రాల్ పెరుగుతుంది. శరీరానికి నేరుగా హాని కూడా జరగవచ్చును. అదేపనిగా తింటే బరువు పెరుగుతుంది.

**నూనె పదార్థాలు:** మామూలు నూనెలు, నూనె గింజలు ఆరోగ్యానికి మంచివే కానీ, జంక్ ఫుడ్ లో బాగా మరిగించిన నూనె వాడతారు. వేడికి నూనెలో రసాయన మార్పులు వస్తాయి. హానికరమైన రసాయనాలు పుట్టుకొస్తాయి. వీటి వలన అనేక జబ్బులు రావచ్చును. కాన్సర్ రిస్కు కూడా పెరుగుతుంది.

**ఉప్పు:** శరీరానికి ఉప్పు అవసరం స్వల్పం. జంక్ ఫుడ్ లో కనపడని ఉప్పు చాలా ఉంటుంది. దీని వలన బీపీ పెరగవచ్చును. ఆయుర్దాయం తగ్గవచ్చును.

**రసాయనాలు:** రుచి కోసం, రంగు కోసం కలిపేవి. మనకు తెలిసిన, తెలియని హానికర పదార్థాలు ఉండవచ్చును.

**పోషకాల లోపం:** జంక్ ఫుడ్ లో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు, విటమిన్లు తక్కువగా ఉంటాయి.

**యాంటి ఆక్సిడెంట్ లాంటి పదార్థాలు:** ఇవి ఇంజిన్ కి గ్రీజు లాంటివి. ఇవి లోపించితే దీర్ఘకాలంలో అన్ని రకాల జబ్బులూ వస్తాయి. ఇవి ప్రకృతికి దగ్గరగా ఉండే ఆహారంలోనే ఉంటాయి. పిండివంటలలోనూ, జంక్ ఫుడ్ లోనూ అసలు ఉండవు. కొనుక్కుందాం అంటే దొరికేవి కావు. చాలా మందికి జంక్ ఫుడ్ అలవాటు చిన్నతనంలోనే మొదలవుతుంది. పసితనంలో ఏర్పడిన రుచులు ఎల్లకాలం ఉండిపోతాయి. దుష్ఫలితాలు మాత్రం పెద్దయిన తరువాతనే వస్తాయి. జంక్ ఫుడ్ అలవాటు అందరికీ ఒక్క లాగా ఉండదు. కొంత మందికి ముదిరి వ్యసనంగా మారుతుంది. దురదృష్టవశాత్తూ, ఇది సమాజానికి తప్పుగా కనపడని వ్యసనం. ఐతే తాగుడు కూడా కొన్ని సమాజాల్లో తప్పు కాదని గ్రహించాలి. మిగతా వ్యసనాల లాగానే మానసిక వత్తిడి, డిప్రెషన్, ఆందోళన లాంటి సమస్యలు ఉన్నవారికి జంక్ ఫుడ్ వ్యసనం వచ్చే రిస్కు ఎక్కువగా ఉంటుంది. జంక్ ఫుడ్ వ్యసనంగా మారిన వారు అది మానలేరు. ఇతర వ్యసనాల లాగానే దీనికి చికిత్స కష్టము. చివరికి ఒకోసారి తిండి వంటబట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాల్సి వస్తుంది.

**జంక్ ఫుడ్ నుండి పిల్లలను ఎలా రక్షించుకోవాలి:** పూర్వం పిల్లలను తోడేళ్ళనుండి, పులుల నుండి రక్షించుకునే వాళ్ళం. ఇప్పుడు జంక్ ఫుడ్ నుండి రక్షించుకునే రోజులు వచ్చినయ్యి. ఇది అంత సులభం కాదు..

**సూచనలు: పెద్దవారి ప్రభావం:** బ్రాహ్మణుల పిల్లలకి మాంసం ఎందుకు అలవాటు కాదో ఆలోచించండి. జంక్ ఫుడ్ పట్ల పెద్దవారికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు దృఢమైన విశ్వాసాలు, అలవాట్లు ఉండాలి. జంక్ ఫుడ్ ను సాధ్యమైనంత వరకు పిల్లల దృష్టిలో పడనివ్వకూడదు.

**మీడియా ప్రభావం:** టీవీ ద్వారానూ, ఇతరత్రానూ వచ్చే జంక్ ఫుడ్ ప్రచారాన్ని ఎలా అపగలం? ఎలక్ట్రానిక్ వినోదం విషయంలో కుటుంబానికి కఠినమైన నియమాలు ఉండాలి. టీవీ పిల్లల వికాసానికి అనేక రకాలుగా అవరోధం.

**బయటి తిండి సంస్కృతి:** ఇది తగ్గాలి. జీవితంలో సరదాలు నింపుకోవటానికి వేరే మార్గాలు చాలా ఉంటాయి.

పుట్టినరోజులు, ఇతర వేడుకలు: ఆడంబరం లేకుండా అర్థవంతంగా ఉండేలా చేసుకోవాలి. జంక్ ఫుడ్ విలువ తగ్గించాలి.

**తాత అమ్మమ్మలు:** పిల్లల పెంపకంలో తాత అమ్మమ్మల పాత్ర వెల లేనిది. ఐతే తల్లిదండ్రులకు, తాత అమ్మమ్మలకు పిల్లల తిండి విషయంలోనూ, క్రమశిక్షణ విషయంలోనూ భేదాభిప్రాయాలు ఉండకూడదు. ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి. పసి మనసులకు పరస్పర విరుద్ధమైన సంకేతాలు చేరకూడదు. పిల్లల తిండి విషయంలో ప్రాథమిక నియమాలను మరచిపోకూడదు. మీరు తినేదే మీ పిల్లలకు పెట్టుకోండి. మీరు తినని తిండి మీ పిల్లలకు ఎప్పుడూ పెట్టకూడదు. అందరూ మంచి తిండే తినండి. మంచి తిండి ప్రకృతికి సాధ్యమైనంత దగ్గరగా ఉండాలి. వీలైనంత వైవిధ్యం ఉండాలి. సాధ్యమైనంత వరకూ కుటుంబంలో అందరూ కలసి తినండి. తిండికి ఉన్న సాంఘిక కోణం గ్రహించండి. మీ పిల్లలు మీ నుండి అంతర్లీనంగా నేర్చుకుంటున్నారని కూడా గ్రహించండి. ఏమీ తినక పోయినా ఫరవా లేదు. మీరు తినేటప్పుడు టేబుల్ దగ్గర కూర్చోబెట్టుకోండి. తినక పోతే మళ్ళీ టైం వచ్చేవరకు ఆగటం అలవాటు చెయ్యండి. ఆకలి విలువ తెలియాలి.

ఒకోసారి పిల్లలు ఎప్పుడూ ఒకటే తింటామని అంటారు. ఉదాహరణకి వట్టి అన్నం. ఇంకేమీ తినరు. ఇదేమీ కొంప మునిగే విషయం కాదు. చూసీ చూడనట్లు వదిలెయ్యండి. వారే దారిలోనికి వస్తారు. మన పని అవకాశాలు కల్పించడం, అడ్డు పడటం కాదు. తినేటప్పుడు దృష్టి తిండి మీదనే ఉండాలి. వినోదం అంటే (టీవీ, కంప్యూటర్, ఫోన్) లాంటివి అసలే ఉండకూడదు. ఈ విషయంలో కుటుంబంలో కఠినమైన నియమాలు ఉండాలి. ఆటపాటలు, వాదసంవాదాలు కూడా ఉండకూడదు. తిండిని కానుక గా వాడకండి. ఆకు కూర తిన్నందుకు ఐస్ క్రీమ్ బహుమానం కాకూడదు. ఏడుస్తుంటే ఊరుకోబెట్టటానికి చిరుతిండి పెట్టకండి పిల్లలకు వారి వయసుకు తగ్గట్టుగా కొన్ని వంటపనులు, ఇంటి పనులు అప్పచెప్పండి. దీని వలన మీకు పని పెరగవచ్చు. కానీ పిల్లలకు మేలు జరుగుతుంది. ఏం వండాలి, ఎలా వండాలి, అని పిల్లలని సంప్రదిస్తూ ఉండండి. వారి స్నేహితులని మీతోపాటు భోజనానికి అప్పుడప్పుడూ పిలవండి. ఇక అలాగే ఇది తామసిక ఆహారం, అంటే ఇటువంటి ఆహారం అతిగా తినడం వల్ల మన మనసుకు గానీ, శరీరానికి కనీ ఎలాంటి పాజిటివ్ ఇంపాక్ట్ కలగదు. ఒకరకంగా ఈ రకమైన ఆహారం మనసుపై చెడు ప్రభావాన్నే కలిగిస్తుంది. ఇంకా ఈ జంక్ స్నాక్స్ కి అడిక్ట్ అవ్వడం వల్ల డిప్రెషన్ వంటి సమస్యలు టీనేజర్స్ లో తలెత్తే అవకాశం ఉందట, అలాగే ఇందులో అధిక సోడియం ఉండటం వల్ల డయాబెటిక్ మరియు బీపీ ఉన్న వారికి ఇవి ఇంకా ప్రమాదకరం కావచ్చు. స్నాక్స్ తినడం తప్పు కాదు, కానీ హేల్తీ స్నాక్స్ ని ఎంచుకోకపోవడం తప్పు! రుచికోసం ఎప్పుడో ఒక సరి అలా కాస్తంత తింటామంటే ఒకే కానీ రోజూ ఇలాంటి జంక్ తింటే ఆరోగ్యం అనారోగ్యంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదు. ఇకనైనా జంక్ ఫుడ్ వాడకం తగ్గిస్తారని ఆశిద్దాం.

# కుంచా సోమయ్య సేవలు వెలకట్టలేం

- సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసులు



**పులివెందుల - సూర్య వాస్తవం:** కంచా సోమయ్య రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వికలాంగుల సంఘం కార్యాలయంలో వికలాంగులకు ప్లేట్లు గ్లాసు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కుంచా సోమయ్య సేవలు వెలకట్టలేమని, మంచి మనసున్న వ్యక్తి మనవతా మూర్తి, స్నేహ శాలి, సేవ తత్వరులుగా పేరుగాంచిన స్వర్గీయ కుంచా సోమయ్య సేవలు అమోఘమని ఆయన అన్నారు. గతంలో పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీలో మెంబర్ గా కూడా కొనసాగారు. అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచా సోమయ్య కుటుంబ సభ్యులు, శివ, చంద్రశేఖర్ ఉమాదేవి, చందన, హరీష్ సుమలిక, లోకేష్‌లు పాల్గొన్నారు.

## ప్రజలు ఇళ్ల నుంచి చెత్తను వేయడంతో డ్రైనేజీ సమస్యలు

- డ్రైనేజీ పనులను పరిశీలించిన కమిషనర్, వైస్ ఛైర్మన్లు



**పులివెందుల - సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మున్సిపల్ ఇన్చార్జి వై యస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ హాఫి జుల్లా తో కలిసి స్థానిక ముద్దనూరు రోడ్డులో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ శుభ్రం చేయు కార్యక్రమాన్ని మంగళవారం తనిఖీ చేశారు.ప్రజలు తమ ఇంటి లోని వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాలకు ఇవ్వకుండా వారి ఇంటికి ముందు వున్న డ్రైనేజీ ఛాంబర్లో వేయడం వల్ల మురుగునీటి సరఫరాకు తీవ్ర అవరోధం జరుగుతోందన్నారు. మురుగునీరు రోడ్లపై పొర్లకుండా శానిటేషన్ సిబ్బంది చూసుకోవాలన్నారు. ప్రజల కూడా వారి వారి ఇళ్లలో చెత్తను తప్పకుండా విధులలోకి వచ్చిన చెత్త పనులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు

- కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు



**సిద్దవటం - సూర్యవాస్తవం:** టపాసులు అమ్మే ప్రతి దుకాణదారుడు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సిద్ధవటం పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం ఆయన సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన టపాసులు దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపులను నివాస ప్రాంతాలు, ఆసుపత్రులకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. టపాసులు స్టాల్స్ దగ్గర ప్రతి ఒక్కరూ సేఫ్టీ ప్రికాషన్స్ అయిన ఇసుక, వాటర్, ఫైర్ ఆర్పేందుకు కావలసిన పరికరాలను ఏర్పాటు చేసుకొని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం సిద్ధవటం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జడ్పీ సీఈవో ఓబులమ్మ



**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పీ సీఈవో ఓబులమ్మ మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్లల గురించి జెడ్పి సీఈఓ చర్చించారు.

## కార్యకర్తల శ్రేయస్సే పరమావధి

- నియోజకవర్గ సీనియర్ నేత పుత్తా రామచంద్రయ్య



**సిద్దవటం - సూర్యవాస్తవం:** సిద్దవటం మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సుగవాసి సుబ్రహ్మణ్యంతో కలిసి పాల్గొన్న ఆయన రూ. 50 వేల రూపాయలు సొంత డబ్బుతో సభ్యత్వ నమోదు చేపడతానని ప్రకటించినట్లు పుత్తా రామచంద్రయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా మాజీ సింగిల్విండో అధ్యక్షులు సుధా మురళి, పెద్దపల్లె ఉపసర్పంచ్ పల్లపోతుల వెంకట రమణ, టీడీపీ నాయకులు పుత్తా బాలయ్య, ముమ్మడి గుంటపల్లి బిసి నాయకులు సుబ్బారాయుడు యాదవ్, భాకరాపేట బిసి నాయకులు శివశంకర్ గౌడ్, ముమ్మడి గుంటపల్లి మాజీ ఉపసర్పంచ్ రమణ, భాకరాపేట మాజీ వార్డ్ సభ్యులు పుత్తా ఎల్లయ్య, మైనారిటీ నేత సత్తార్ బాషా, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మినారాయణ, మాధవరం వార్డ్ సభ్యులు సామల చెంగయ్య, అవ్వారు రవిశంకర్, మాధవరం యూనిట్ ఇంచార్జి నాగేంద్ర బాబు, సిద్దవటం యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద రాయల్, తెలుగు యువత మండల అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాణాల హరి, బూత్ కన్వీనర్లు బాలచంద్ర, ఓబుల్ రెడ్డి, గాంధీ నగర్ గంగుల నరసింహులు, గంగాధర్, తదితర టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.

# ప్రశాంతంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

## - ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి






**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో మంగళవారం మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 11 అంశాలతో నిర్వహించిన ఈ సమావేశంలో 10 అంశాలు ఆమోదం పొందగా, ఒక అంశాన్ని రద్దు చేశారు. కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ 13వ వార్డులో అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై చర్యలు తీసుకోవాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ నవంబర్ 4 వ తేదీ జాయింట్ సర్వే చేయిస్తామని తెలపగా, కౌన్సిలర్ సంతృప్తి చెందక పోవడంతో ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు కల్పించుకొని జాయింట్ సర్వే వరకు పనులు నిలిపివేసి, పూర్తి చేసి ప్రభుత్వ స్థలం ఐతే చర్యలు తీసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగరాజు త్వరలోనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ మల్లికార్జున పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గతంలో 18 భవనాల విషయమై న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లగా వాటికి దాదాపు 3.18 కోట్ల రూపాయల ఫెనాల్టీ విధించారని, మరో 20 బిల్డింగ్ లకు కూడా మరో 3 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం వుందని తెలిపారు. 17వ వార్డులో అక్రమ నిర్మాణాలపై కౌన్సిలర్ మరోసారి కౌన్సిల్ దృష్టికి తీసుకొస్తూ, తమకు తెలియకుండానే సర్వే ఎలా చేయించారని ప్రశ్నించారు. ఏసిపి నాగరాజు మాట్లాడుతూ ఆ వార్డులో సర్వే జరిగిందని తెలిపారు. 3వ వార్డులోని మెడినోవా సమీపంలోని మడూరు కాల్వలో షీల్డ్ ను సరిగ్గా తొలగించ లేదన్నారు. స్పందించిన కమిషనర్ పూర్తిగా తొలగించారని వివరించారు. 33 వ వార్డులో కుక్కల బెడద అధికంగా ఉందని, ఎస్.వి.వి. బాయ్స్ హైస్కూల్ దగ్గర మున్సిపల్ స్థలాన్ని ప్రవేట్ వ్యక్తులు ఆక్రమించే యత్నం చేస్తున్నారని తెలపగా, కమిషనర్ స్పందిస్తూ కుక్కల బెడద నివారణకు కృషి చేస్తామని, ఎస్.వి.వి. స్కూల్ సమీపంలోని స్థలాన్ని పరిశీలించి తగు రక్షణ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ఎగ్జిబిషన్ గుత్తేదారులు గెజిట్ పాటించడం లేదని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కమిషనర్ అధిక ధరలకు విక్రయాల పై విచారణ చేయిస్తున్నామన్నారు. అదే విధంగా మున్సిపాలిటికి మొత్తం డబ్బు చెల్లించారా అని వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు రెడ్డి అడుగగా కమిషనర్ 1.50 కోట్ల రూపాయలు చెల్లించారాని, మిగిలిన మొత్తం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని, గతంలో కూడా పలువురు జీఎస్టీ బకాయి పడ్డారని వారి నుండి కూడా రికవరీ చేస్తామని వివరించారు. కౌన్సిలర్ కమాల్ బాష మాట్లాడుతూ కేవలం ఒక ఎగ్జిబిషన్ విషయమే కాకుండా మున్సిపల్ అధికారులు అన్ని విషయాలలో గెజిట్ పాటించి తీరాలని స్పష్టం చేశారు. మరో వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ మున్సిపల్ పార్క్ లో వాటర్ ఫౌంటెన్ ఎందుకు వినియోగంలో లేదని ప్రశ్నించగా అధికారులు స్పందిస్తూ అక్కడ నైట్ వాచ్మెన్ లేక పోవడం వలన ఫౌంటెన్ లోని వస్తువులు అపహరణకు గురయ్యాయని, త్వరలోనే వినియోగం లోకి తెస్తామని వివరించారు. ఛైర్ పర్సన్, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నైట్ వాచ్మెన్ ను కానీ, మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి గాని అక్కడ విధులు వేయాలని కోరారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తెలిపే సమస్యలను తప్పనిసరిగా వచ్చే కౌన్సిల్ సమావేశం లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మున్సిపల్, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా ఆ విధంగా స్థలాలు ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్రమ నిర్మాణాలు, మున్సిపల్, ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు సంబంధించి సచివాలయ ఉద్యోగులతో సర్వే చేయించాలని వివరించారు.

# ఆర్థిక స్థోమత లేని యువతులకు సివిల్స్ శిక్షణ



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రతిభ ఉండి ఆర్థిక స్తోమత లేని యువతులకు న్యూఢిల్లీకి చెందిన డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ ఆలోచనల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది యువతులకు సివిల్స్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. మంత్రి సత్య కుమార్ ప్రోత్సాహంతో ప్రొద్దుటూరు నియోజకవర్గం లో కూడా ఆర్థిక స్తోమత లేని ప్రతిభగల విద్యార్థినిలకు ప్రోత్సాహం అందించి మరింత మందిని సివిల్స్ టాపర్లుగా నిలిపేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి పోటీ పరీక్షలలో ప్రొద్దుటూరు విద్యార్థులు ప్రతిభ చూపుతున్న సంగతి తెలిసిందే అన్నారు మరింత మందిని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వారి శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తున్న ఆయనకు అభినందనలు తెలిపారు. సివిల్స్ శిక్షణ పొందే యువతులు నవంబర్ మూడవ తేదీ స్థానిక కామిశెట్టి డిగ్రీ కళాశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల యువతులు క్రింది నెంబర్లకు సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు ఒంటేరు శ్రీనివాసరెడ్డి- 98856099, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి - 9985061155 లను సంప్రదించాలని సూచించారు.

## స్వచ్ఛ దివాలి శుభ దివాలి




**మైదుకూరు - సూర్య వాస్తవం:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమి రెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి గారి ఆదేశాల మేరకు దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా, నెహ్రూ యువ కేంద్ర కడప జిల్లా కన్వీనర్ మణికంఠ మైదుకూరు బాధ్యులు శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్ బి ఎస్ వై ఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తో కలిసి మైదుకూరు పట్టణంలో గల అగ్రికల్చర్ మార్కెట్ పరిసరాలను, అంకాలమ్మ గుడి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా బాధ్యులు మణికంఠ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్ఎస్ఎస్ యువకేంద్ర ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ పరిసరాలను, అంకాలమ్మ గుడి పరిసరాలను శుభ్రం చేయటం మంచి కార్యక్రమం అని వాలంటీర్లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల సూచీలో భారతదేశం పర్యావరణ పరిరక్షణ లో వెనుకబడి ఉండటం దురదృష్టకరమని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి పర్యావరణ సూచిని పెంచవలసిన బాధ్యత యువతపై ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి వాలంటీర్లపై ఎక్కువగా ఉందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు కలిసి మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయటం చాలా మంచి విషయమని, వాలంటీర్లు దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శ్రమదానం చేస్తున్నప్పుడు పాటల ద్వారా దేశభక్తిని పెంపొందించేలా యువతను ఉర్రుతలారించాడు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీరు, ఎస్ బి ఎస్ వై ఎం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు అధికారులు ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రోడ్డును పనులు పూర్తి చేయించాలి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రజలకు ఇబ్బందికరంగా మారిన రోడ్డును వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన ఈ విషయమై మాట్లాడుతూ అమృత నగర్ నుంచి మడూరు రోడ్డులో కలిసే రోడ్డులో మొత్తం సిమెంటు రోడ్డు వేసి మధ్యలో దాదాపుగా వంద మీటర్లు సిమెంట్ రోడ్డు వేయకుండా ఆపారు దాని కారణంగా ఆ దారిలో పోయే ఆటోలు మోటర్ బైకులు వర్షం వస్తే చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు మోటార్ వెహికల్ లో పోయేవారు చాలామంది కిందపడి గాయాలు పాలవుతున్న దృశ్యాన్ని మనం చూస్తున్నాము దాదాపుగా ఆ రోడ్లో వందలాది మంది ప్రజలు వాహనాలుతిరుగుతుంటాయి అటువంటి రోడ్డును బాగు చేయడంలో సంబంధిత అధికారులు ఓట్లు వేయించుకొని గెలిచిన పాలకులు ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు ఆ రోడ్డుకు సంబంధించి ఎవరైనా భూమి గల యాజమానులు అడ్డుపడుతుంటే వారితో అధికారులు మాట్లాడి ఆ భూమి కి సంబంధించినవారికి డబ్బులు ఇచ్చి సమస్య పరిష్కరించాలని అన్నారు లేకపోతే ప్రభుత్వానికి సంబంధించిన రాజీవ్ స్వగృహ భూమిలో నుంచి రోడ్డు వేయాలని తెలిపారు లేనిపక్షంలో సంబంధిత ఆఫీస్ వద్ద అమృత నగర్ ప్రజలను కలుపుకొని ఆందోళన చేపడతామని అన్నారు ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం సుందరయ్య నగరు ఏరియా కార్యదర్శి పి శేఖర్ మడూర్ రోడ్ ఆటో శాఖ కార్యదర్శి ఆటో యూనియన్ నాయకులు శివ గౌస్ పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛ భారత్




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మన చుట్టూ ఉన్న పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అన్నారు. భారత ప్రభుత్వము యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా వికశిత పౌండేషన్ ఆధ్వర్యంలో దివాలి విత్ మై భారత్ అనే స్వచ్ఛత ప్రోగ్రాంను మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన, ఒంటెరు శ్రీనివాసుల రెడ్డి, వికశిత పౌండేషన్ శూలం లక్ష్మీ దేవి డాక్టర్ నరసింహ, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్, రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజ్, వేదవ్యాస డిగ్రీ విద్యార్థులతో కలసి కూరగాయల మార్కెట్ పరిసరాల ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వి సుబ్బరాయుడు, జూటూరు విజయ్ కుమార్, వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ హరి నారయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గౌరి శంకర్, రాణి తిరుమల డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి వేదవ్యాస డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామలక్ష్మి రెడ్డి, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటీలో గెస్ట్ లెక్చర్




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరీ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరాబాద్ బెల్ రిటైర్డ్ డిజిఎం ఉమామహేశ్వర రెడ్డి విద్యార్థులకు ఇన్సిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో థింకింగ్, కొలాబ్రేషన్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ ఐడియాల గురించి, వర్క్ ఎక్స్ పీరియన్స్ తదితరాల గురించి తెలిపారు. ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ఒక సక్సెస్ ఫుల్ ఇన్నోవేటర్ గా ఎదగాలంటే మంచి టీం వర్క్, వర్క్ కల్చర్ విద్యార్థి దశలోనే అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడిలు పాల్గొన్నారు.

## పసల సిద్ధార్థ
## సౌత్ జోన్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట ఉన్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస డిగ్రీ కళాశాల నుండి పసల సిద్ధార్థ.ప్రథమ సంవత్సరం బిఎస్సి మ్యాథమెటిక్స్ చదువుతున్న విద్యార్థి యూనివర్సిటీలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీ ఎంపికలలో సిద్ధార్థ ఎంపిక జరిగి సౌత్ జోన్ లో ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో వైవియూ యూనివర్సిటీ తరపున పాల్గొనడం జరిగినది అని వ్యాయామధ్యాపకులు కే కన్నయ్య తెలిపారు. సిద్ధార్థ ను కళాశాల కరెస్పాండెంట్ ఇరగ రెడ్డి తిరుపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎం.రామచంద్ర రెడ్డి, వ్యాయామ వ్యాయామధ్యాపకుడు కే.కన్నయ్య కళాశాల అధ్యాపకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు అభినందనలతో హర్షం వ్యక్తంచేశారు.

## లక్కిరెడ్డిపల్లె తహసీల్దారుగా శ్రీనివాసులు




**లక్కిరెడ్డిపల్లె - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ గా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి తాసిల్దారుగా ఉన్న ప్రసన్న లక్ష్మి లక్కిరెడ్డిపల్లె తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. లక్కిరెడ్డిపల్లె మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా రాజేష్ బాధ్యతలు చేపట్టారు.రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ పరిష్కారం దిశగా కృషి చేస్తామని తాసిల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ మండలంలో ఎక్కువ రెవిన్యూ పరంగా భూ సమస్యలు ఉన్నాయని పరిష్కరించేందుకు సిబ్బందితో కలిసి తన వంతు కృషిచేసి రైతులకు న్యాయం చేస్తానని అన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )